

ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి 4లో..

# నేటి ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784



## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

9100900918

9100900931



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | మంగళవారం | 26- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 83 | పేజీలు : 8 | వెల : 4/-


## స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా ఉస్మానియా

### అభివృద్ధి చేద్దామన్న సీఎం

- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నిరసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణపదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా

మిగతా 3వ పేజీలో..



### కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- ఓయూలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

2లో..

### ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్, మంత్రులు

- బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ
- రాహుల్ ర్యాలీ కోసం నేడు బీహార్‌కు

3లో..



## మోసం చేయండలో ఇద్దరూ ఇద్దరే

- ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు పీఎం మోడీ, సీఎం రేవంత్ టోపీ
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న ముఖ్యమంత్రి
- తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు. బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని, ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని

మిగతా 2వ పేజీలో..




### ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

- అమెరికా సుంకాలపై మోడీ పరోక్ష వ్యాఖ్య
- గుజరాత్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

3లో..

### మోడీ డిగ్రీపై వివాదం

- వివరాలు తెలపాల్సిన అసవరం లేదని హైకోర్టు వెల్లడి



### అనారోగ్య కారణాలతోనే రాజీనామా!

- జగదీప్ ధన్‌ఖడ్ విషయంలో అమిత్‌షా వివరణ
- ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలపై ఖండన
- విపక్షాల తీరును తప్పు పట్టిన కేంద్ర హెూంమంత్రి
- దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు

2లో..



3లో..

### దర్యాప్తునకు సహకరించండి

- ప్రభాకర్‌రావుకు సుప్రీం ఆదేశం

## బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

- రాజకీయ ముఖచిత్రంలో ఆ పార్టీ ఇక మాయం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు
- కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్‌కు హితవు
- కరీంనగర్‌లో కార్యకర్తల మీటింగ్‌లో ప్రసంగం



**కరీంనగర్- నేటి ప్రభాత సూర్య :** రాజకీయ ముఖచిత్రంలో బీఆర్‌ఎస్ అనే పార్టీ ఉండదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మిటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు.లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్‌ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జన హిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు.దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల

మిగతా 2వ పేజీలో..

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్
- సిఎం ఓయూ పర్యటనపై హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు.పోలీసు బలం,

మిగతా 2వ పేజీలో..



2లో..

### దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

- యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం



3లో..

### అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

- మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు



### బహ్రెయిన్‌లో మనోళ్లకు జైలు శిక్ష

- ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు
- తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు
- శిక్షపడ్డవారిలో నిజామబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు

2లో..



### కోదండరామ్‌పై మొసలి కన్నీరు

- దమ్ముంటే కోదండను సిఎంను చేయాలి
- ఉస్మానియాకు వేయికోట్లు ప్రకటించాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్

3లో..



2లో..

### బిడ్డ కోసమే కడియం పార్టీ మార్పు

- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శలు

## మరో రేవ్ పార్టీ భగ్నం



- పట్టుబడ్డ వారిలో రాజమండ్రి డిప్యూటి తహసిల్దార్
- ఈగల్ టీమ్.. గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్
- 20 గ్రాముల కొకైన్, 8 ఎక్స్‌టసీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంఏ సీజ్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** మరోరేవ్పార్టీని పోలీసులు భగ్నం చేశారు. ఈగల్ టీమ్.. గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్ పార్టీ భగ్నం చేశారు. మాదాపూర్ డీసీపీ వినీత్ దీనికి సంబంధించి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్‌లో రైడ్ నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసు కున్నామని,అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ ఫెడ్లర్లు తేజ, విక్రమ్ తోపాటు-, ముగ్గురు వినియోగదారులు నీలిమ, పురుషోత్తం, భార్గవ్ ఉన్నారు. ట్రాన్స్‌పోర్టర్ చందన్ కూడా వీరిలో ఉన్నారని డీసీపీ చెప్పారు. నిందితుల నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, 20 గ్రాముల కొకైన్, 8 ఎక్స్‌టసీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంఏ సీజ్ చేశామని

మిగతా 2వ పేజీలో..

### ఎసిబికి చిక్కిన వ్యవసాయాధికారి

- లంచం తీసుకుంటుండగా పట్టివేత
- ఫర్టిలైజర్ షాప్ యజమాని నుంచి రూ. 50 వేలు డిమాండ్
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన

- 3లో..

### పర్యావరణ హిత మట్టి గణపతులనే పూజిద్దాం

- సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక



- 2లో..

### పురోహితుడికి సైబర్ నేరగాళ్ల ఉచ్చు!

- పూజ పేరిట వల విసిరిన కేటుగాళ్లు
- అకౌంట్ నుంచి రూ.6లక్షలు స్వాహా
- పురానాపూల్ పురోహితుడికి శఠగోపం
- సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు

- 3లో..

### జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

- ప్రభుత్వ భూమికి కబ్జా నుంచి విముక్తి
- 2వేల గజాల భూమి విలువ వందకోట్లు: హైడ్రా



3లో..

## రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

- రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ
- రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



**కరీంనగర్- నేటి ప్రభాత సూర్య :** కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాల పాటు రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది'

మిగతా 2వ పేజీలో..

## గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్- నేటి ప్రభాతసూర్య :** దేశంలోని ఐఐటీలు సహా ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఎంటెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యు యేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల పక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించన్నట్లు ఐఐటీ గువాహటి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.



# అనారోగ్య కారణాలతోనే రాజీనామా!

- జగదీప్ ధన్‌ఖడ్ విషయంలో అమిత్‌షా వివరణ
- ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలపై ఖండన
- విపక్షాల తీరును తప్పు పట్టిన కేంద్ర హెూంమంత్రి
- దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు.ఓ వార్తా సంస్థ ఇంటర్వ్యూలో అమిత్‌షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు- చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ రాజీనామా లేఖలో పేర్కొన్నారు.రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీ కాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.



## కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- ఓయూ పర్యటనలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తుచేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ.కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

- యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ సమే రైనాతో పాటు ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు గటట్ఇ హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ మనోభావాలను దెబ్బతీయడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమే రైనాతో పాటు- విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సోనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీ-షన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

# బహ్రెయిన్‌లో మనోళ్లకు జైలు శిక్ష

- ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు
- తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు
- శిక్షపడ్డవారిలో నిజామబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు



**నిజామాబాద్- నేటి ప్రభాత సూర్య :**

బహ్రెయిన్‌లో కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు. ఆహార భద్రతా ప్రమాణాలను గల్ఫ్ దేశాలన్ని ఖచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాయి. అయినా కొందరు వ్యాపారస్థులు అక్రమాలకు పాల్పడుతుంటారు. ఆ అక్రమాలు వెలుగులోకి వచ్చినపుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. అరబ్బు దేశానికి పని చేయడానికి వచ్చిన ఓ పంజాబ్ యువకుడు తను పని చేస్తున్న సంస్థలోని లొసుగులపై ఫిర్యాదు చేశాడు. దాంతో తెలుగువారితో సహా మరో 19 మంది జైలు పాలయ్యారు. బహ్రెయిన్ లోని ఒక ప్రముఖ ఆహార సామాగ్రి సరఫరా సంస్థలో పని చేస్తున్న తెలుగు వారితో సహా మొత్తం 19 మంది భారతీయులు ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై రెండేళ్ల జైలు శిక్షను అనుభవించనున్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల జిల్లాలకు చెందిన ఒక్కొకరు చొప్పున మొత్తం అయిదుగురు తెలంగాణ ప్రవాసీయులకు బహ్రెయిన్ హైకోర్టు రెండేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఒక యువకుడు కొద్ది కాలం క్రితం బహ్రెయిన్ లోని సదరు ఆహార సంస్థలో కార్మికుడిగా పని చేయడానికి వచ్చాడు. అయితే తాను ఆశించిన పని లభించకపోవడంతో ఆగ్రహం పెంచుకున్నాడు. ఆహార గిడ్డంగిలో ఆహార ప్యాకెట్లపై గడువు ముగింపు తేదీలను మారుస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వీడియో రికార్డింగ్ చేసి నేరుగా బహ్రెయిన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు, వాణిజ్య, ఆరోగ్య శాఖ అధికారులు గిడ్డంగులపై దాడులు చేసి గడువు ముగిసిన 14 వేల వివిధ ఆహార ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 29 మందిని అరెస్ట్ చేసారు. విచారణ అనంతరం, ఏడుగురు భారతీయులను విడుదల చేశారు. స్థానికులయిన యాజమానులతో పాటు- మొత్తం 19 మంది భారతీయులకు జైలు శిక్షలు విధించారు. హై కోర్టుకు అప్పీలుకు వెళ్లినా ఫలితం లేకపోయింది. కాగా, తమ వలన కష్టాలు ఎదుర్కొంటు-న్న భారతీయ కార్మికులకు వీలయినంతగా సహాయం చేసేందుకు సదరు సంస్థ సిద్ధమైంది. స్వదేశంలోని వీరి కుటు-ంబాలకు కూడా ప్రతి నెలా ఆర్థిక సహాయం చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నట్లు- సమాచారం. రెండేళ్ల జైలు శిక్ష అనంతరం ఈ కార్మికులను దేశం నుంచి బహిష్కరించాలని న్యాయస్థానం తీర్పునిచ్చింది.

## బిడ్డ కోసమే కడియం పార్టీ మారారు

- తన రాజకీయ సమాధిని తానే కట్టుకున్నారు
- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శలు



**జనగామ- నేటి ప్రభాత సూర్య :** ఫిరాయింపుల్లో ముందు వరుసలో ఉన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏపార్టీలో ఉన్నానో చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడని మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరానని స్వయంగా కడియం శ్రీహరి చెప్పారు. అభివృద్ధి కోసమే పార్టీ మారారని కడియం అంటున్నారు. కడియం శ్రీహరి అప్రూ వర్‌గా మారారు. కడియం శ్రీహరికి అభివృద్ధి ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు. 15 ఏళ్లు మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు అభివృద్ధి గుర్తుకు రాలేదా అని నిలదీశారు. తన బిడ్డను ఎంపీ చేయడం కోసం కడియం శ్రీహరి పార్టీ మారారు. తన రాజకీయ సమాధిని తానే కట్టుకున్నారన్నారు. ఆయన విదేశాల్లో ఆస్తులు సంపాదించుకున్నారు, హైడల్ ప్రాజెక్టులు అమ్ముకున్నారని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రిగా పోస్టులు అమ్ముకున్నారు. కడియం శ్రీహరి అభివృద్ధి కావడం తప్పా స్టేషన్ ఘన్ పూర్‌ను అభివృద్ధి చేయలేదని విమర్శించారు. జస్టిస్ బి.ఆర్.గవాయ్ మూడు నెలల గడువు ఇచ్చి స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని డైరెక్షన్ ఇచ్చారు. స్పీకర్ రాజ్యాంగాన్ని పరిరక్షించాలి. అంబేద్కర్ పైన గౌరవం ఉంటే స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు వింటే స్పీకర్ కోర్టు ధిక్కరణ కిందకు వస్తారు. కడియం శ్రీహరి అంటే అవినీతి తిమింగలం అని మండిపడ్డారు. కాంట్రాక్టర్ల నుంచి పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడ్డారు. బినామీ పేర్లతో కడియం శ్రీహరికి ఆస్తులు ఉన్నాయని పేర్కొన్నారు.టిక్కెట్ ఇవ్వకపోతే పార్టీ మారతనని కడియం శ్రీహరి కేసీఆర్ ను బ్లాక్ మెయిల్ చేశారని విమర్శించారు. కడియం శ్రీహరికి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు.

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

మొదటిపేజీ తరువాయి..

బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చ లేరు. ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాలపేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్ క్యాలెండర్‌ను జాబ్‌లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉస్మానియా వర్సిటీకి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యా, హోంశాఖను మీ వద్ద పెట్టుకున్నది. ఒక్క విద్యార్థులే కాదు,యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తు న్నది. మొత్తం తెలంగాణ సమాజంమీద నిషేధాజ్ఞలు విధిస్తారా.. ఏడో గ్యారంటీగా ప్రజాపాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్‌రెడ్డి అని విమర్శించారు.

## హైదరాబాద్‌లో మరో రేవ్ పార్టీ భగ్నం

మొదటిపేజీ తరువాయి..

డీసీపీ తెలిపారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన రాహుల్, మణిదీప్ ఇద్దరు పరారీలో ఉన్నారని అన్నారు. విక్రమ్, తేజ, నీలిమ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా, రాజమండ్రిలలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ న్యూ ఇయర్ సందర్భంగా గోవాలో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు.అందులో నీలిమ కూడాఉన్నారు.పట్టుబడ్డ నిందితులు ప్రతిసారీ రేవ్‌పార్టీకి రాహుల్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఈ కేసులో పట్టుబడ్డ డ్రగ్ ఫెడ్లర్ విక్రమ్ మల్నాడు రెస్టారెంట్ సూర్యకు స్నేహితుడు.అని డీసీపీ తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు మణిదీప్ డిప్యూటీ తహసిల్దార్. మణిదీప్ రాజమండ్రిలో ఉంటూ, రాజమండ్రితో పాటు గోవాలో పార్టీలు అరెంజ్ చేస్తాడు. రాజమండ్రిలో మణిదీప్‌కు సొంత ఫాంహౌస్ ఉంది. అక్కడ కూడా రేవు పార్టీలు ఏర్పాటు చేశాడు. నీలిమకు, తేజకు మణిదీప్ డ్రగ్స్ అలవాటు చేశాడు. విక్రమ్, నీలిమ ఐటీ- ఉద్యోగులు. తేజకు క్లౌడ్ కిచెన్ బిజినెస్ ఉంది. బిజినెస్‌లో లాభాలు రాకపోవడంతో రేవు పార్టీ అరేంజ్ చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన రాహుల్ కు నైజీరియన్ మైక్ డ్రగ్స్ సప్లయ్ చేసాడు. తేజా డబ్బులు ఇస్తే చందన్ డ్రగ్స్ తీసుకు వస్తాడు. బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున ఈ డ్రగ్స్ తీసుకు వచ్చారు.


## ఇద్దరూ ఇద్దరే

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు.ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్‌రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు – అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

మొదటిపేజీ తరువాయి..



వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ గౌడ్ అన్నారు . కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు- తమ దగ్గర ఆధారాలున్నాయన్నారు. బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్‌కి మెజారిటీ ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్‌రూమ్ ఇంట్లో 69 ఓట్లు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్‌ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు.

## రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

మొదటిపేజీ తరువాయి..

అని వ్యాఖ్యానించ లేదా? హిందువులను 'హింసాత్మకులు' అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు. రామ్ మందిర ప్రాణ ప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు. ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, విశ్వాసం. రాముడు రాజకీయాల కోసం కాదు... ఈ దేశపు గుండె చప్పుడు అని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి సందర్భాల్లో కాంగ్రెస్ వైఖరి ప్రజలు మర్చిపోలేరని, రాముని పట్ల ఉన్న ఆప్యాయతను బీజేపీ ఎప్పటికీ రాజకీయం చేయదని బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

## పర్యావరణ హిత మట్టి గణపతులనే పూజిద్దాం

- సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణలో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంభందాల శాఖ స్పెషల్ కమిషనర్ సి. హెచ్.ప్రియాంక కోరారు. సోమవారం సమాచార శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమిషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గణేష్ చతుర్థి పది రోజుల పాటు- జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. రసాయనాలు, పి.ఓ.పి తో తయారు చేసిన గణపతి విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, ఈఒఊ రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీప్రసన్నను హింసించి చంపారు

**ఖమ్మం- నేటి ప్రభాత సూర్య :** ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో సంచలనం సృష్టించిన వివాహిత లక్ష్మీప్రసన్న అనుమానాస్పద మృతి కేసులో కుటుంబం ఆందోళనకు దిగింది. తమ కుమార్తెను అల్లుడు నరేశ్ రెండేళ్లుగా గృహనిర్బంధం చేసి, హింసించి చంపారని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సోమవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎదుట లక్ష్మీప్రసన్న బంధువులు ధర్నాకు దిగారు. ఆమె మరణానికి కారణమైన భర్తను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పీఎస్ ముందు ఆందోళన చేస్తుండటంతో రహదారిపై వాహనాలు స్తంభించిపోయాయి. నరేశ్‌తో వివాహ సమయంలో రెండెకరాల మామిడితోట, అర ఎకరం పొలంతోపాటు రూ.10 లక్షల నగదు, రూ.10 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను కట్నంగా ఇచ్చామని లక్ష్మీప్రసన్న తల్లిదండ్రులు తెలిపారు. అశ్వారావుపేటకు వెళ్లిన ఏడాదిపాటు- తమ కుమార్తె మాట్లాడేది. రెండేళ్ల నుంచి ఆమెను చూపించలేదు, ఫోన్ చేసినా మాట్లాడనివ్వలేదు. మేము వెళ్లినా ఊర్లో లేదని ఏవేవో కారణాలు చెప్పి పంపించేవారు. ఆమెను గృహ నిర్బంధం చేసి ఆహారం పెట్టకుండా చంపేశారని వాపోయారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784



## సిఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ అడ్హక్ కమిటీ సభ్యులు కలిసారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి-2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దర్యాప్తునకు సహకరించండి



- ప్రభాకర్‌రావుకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరివిచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు.ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

## అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

- మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు- చేసుకున్నట్లు- పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ క్రమంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవారి కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## ఎసిబికి చిక్కిన వ్యవసాయాధికారి

- లంచం తీసుకుంటుండగా పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం- నేటి ప్రభాత సూర్య :** ఏసీబీ ఎన్ని దాడులు చేస్తున్నా ఎంత మందిని అరెస్టు చేస్తున్నా అధికారుల చేతివాటం మారటం లేదు. ఏసీబీకి దొరికితే ఉద్యోగం రిస్క్‌లో పడుతుందని కూడా ఆలోచించకుండా టేబుల్ కింద చేయి పెడుతూనే ఉన్నారు. సోమవారం కొత్తగూడెం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికారు. లక్ష్మీదేవి పల్లి మండలం బంగారు చిలక గ్రామంలోని ఫర్టిలైజర్ షాప్ యజమాని నుంచి రూ. 50 వేల లంచం డిమాండ్ చేయగా... ఇవాళ రూ.25 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. యూరియా అమ్మకాల కోసం షో కాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపసంహరించుకునేందుకు రూ 25 వేలు తన కార్యాలయం విద్యానగర్ లో లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏసీబీ డీఎస్పీ వై రమేష్ .. కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడిఏ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడీఏ నరసింహారావు ఫెర్టిలైజర్ షాపు యజమాని వద్ద 25 వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహారణ

- ఢిల్లీ పోలీసులకే రక్షణ బాధ్యతలు అప్పగింత



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ఢిల్లీ ముఖ్యమంత్రికి కల్పించిన జెడ్ కేటగిరీ సీఆర్‌పీఎఫ్ సెక్యూరిటీని కేంద్రం ఉపసంహరించుకున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇకపై ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రత కల్పించనున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై దాడి చేసిన నేపథ్యంలో కేంద్రం సీఎంకు జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించింది. ముఖ్యమంత్రికీ భద్రత కల్పించాలని కేంద్ర హోమ్ శాఖ సీఆర్‌పీఎఫ్‌ను ఆదేశించింది. ఈ భద్రతను మరింత కాలం పొడిగించొచ్చన్న వార్తలు వెలువడ్డాయి. అయితే, కేంద్రం ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ భద్రతా ఏర్పాట్లను తొలగించేందుకు నిర్ణయించింది. ఇకపై సీఎం భద్రత వ్యవహారాలను ఢిల్లీ పోలీసులు పర్యవేక్షించనున్నారు. సీఎం రేఖ గుప్తా సివిల్ లైన్స్‌లోని 'జన్ సున్‌వాయి' కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఈ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సక్రియా రాజేశ్‌భాయ్ ఖిమ్జి ఆటోడ్రైవర్ అని, అతడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన వాడని పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తులో భాగంగా పోలీసులు.. సీఎం నివాసంలో భద్రతా లోపాలను కూడా గుర్తించారు. ఈ లోపాల కారణంగా పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను హోం మంత్రిత్వ శాఖకు పంపించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పురోహితుడు

- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** సైబర్ నేరాలపై ఎంత అవగాహన కల్పిస్తున్న ఎవరో ఒకరు ఆ ఉచ్చులో చిక్కుకుంటూనే ఉన్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో బ్యాంకింగ్‌కి సంబంధించిన వివరాలను వెల్లడించవద్దని పదే పదే చెబుతున్నా.. ఆ మాట పెడచెవిన పెట్టి సైబర్ నేరగాళ్ల కాటుకు బలి అవుతున్నారు. తాజాగా నగరానికి చెందిన ఓ పురోహితుడికి సైబర్ నేరగాళ్లు కుచ్చుటోపీ పెట్టారు. పాతబస్తీ పురానాపూల్‌కి చెందిన పురోహితుడిని పూజ పేరుతో కేటుగాళ్లు రూ.6 లక్షలు కాజేశారు. సికింద్రాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి కాల్ చేస్తున్నామని.. కల్నల్ సర్ ఆరోగ్యం బాగోలేదని చెప్పారు. 11 రోజుల పూజ కోసం 21 మంది పురోహితులు కావాలని నమ్మబలికారు. అడ్వాన్స్ కింద మూడు లక్షలు చెల్లిస్తామని కూడా చెప్పారు. తొలుత రూ.10 పంపి.. ఆ తర్వాత వీడియో కాల్ చేసి మిగితా డబ్బు పంపిస్తామని కార్డు, పిన్ వివరాలు తెలుసుకున్నారు. దాంతో విడతల వారిగా రూ.5.99 లక్షలు నేరగాళ్లుకాజేశారు. మోసపోయినట్లు- గ్రహించిన బాధితుడు 1930కు కాల్ చేసి జరిగింది చెప్పాడు. దీనిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

- అమెరికా సుంకాలపై మోడీ పరోక్ష వ్యాఖ్య
- గుజరాత్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**అహ్మదాబాద్- నేటి ప్రభాత సూర్య :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి పరోక్షంగా స్పందించారు. 'ఎంత ఒత్తిడి వచ్చినా.. రైతులకు హాని జరగనివ్వం' అని చెప్పారు. సోమవారం అహ్మదాబాద్‌లో రూ.5,400 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అమెరికా సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంత ఒత్తిడి వచ్చినా.. తమ ప్రభుత్వం తట్టుకునే బలాన్ని పెంచుకుంటూనే ఉంటుందన్నారు. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులకు ఎటువంటి హాని జరగనివ్వదని అన్నారు.నేడు ప్రపంచంలో, ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రయోజనాల ఆధారంగా రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ అహ్మదాబాద్ గడ్డ మీద నుంచి చెబుతున్నా..చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులు.. అందరికీ, నేను మీకు పదే పదే హామీ ఇస్తున్నా. మీ ప్రయోజనాలు మోడీకి అత్యంత ముఖ్యమైనవి. ఎంత ఒత్తిడి వచ్చినా, తట్టుకునే శక్తిని మనం పెంచుకుంటూనే ఉంటాం అని చెప్పారు. కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలంటూ డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై భారీ సుంకాలు విధించాడు. రెండు సార్లు 25 శాతం చొప్పున మొత్తం 50 శాతం అదనపు సుంకాలను విధించాడు. తాము చెప్పినట్లు- వినకపోతే.. భారత్ మరిన్ని సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే.



### మోడీ డిగ్రీ వివరాలు తెలపాల్సిన అసవరం లేదన్న హైకోర్టు

**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ ఢిల్లీ విశ్వవిద్యాలయానికి కేంద్ర సమాచార కమిషన్ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు పక్కనపెట్టింది. ఈ మేరకు ఫిబ్రవరి 27న రిజర్వ్ చేసిన తీర్పును జస్టిస్ సచిన్ దత్తా సోమవారం వెలువరించారు. నీరజ్ అనే వ్యక్తి ప్రధాని మోదీ డిగ్రీ వివరాల కోసం సమాచార హక్కు చట్టం కింద సీఐసీకి దరఖాస్తు పెట్టారు. ప్రధాని 1978లో బీఏ పూర్తి చేశారు. దీంతో ఆ ఏడాది బీఏ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి రికార్డుల తనిఖీకి 2016 డిసెంబరులో ప్రధాన సమాచార కమిషనర్ అనుమతించారు. దీన్ని డీయూ సవాలు చేయగా.. 2017 జనవరిలో ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది.

## జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

- ప్రభుత్వ భూమికి కబ్జా చెర నుంచి విముక్తి
- 2వేల గజాల భూమి విలువ వందకోట్లు: హైడ్రా



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** హైడ్రా మరో ఆక్రమణను తొలగించింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలోని ప్రధాన రహదారికి ఆనుకుని, ఆక్రమణలకు గురైన 2,000 చ.గ.ల భూమిని కాపాడినట్టు హైడ్రా అధికారులు వెల్లడించారు.మార్కెట్‌లో ఈభూమి విలువ సుమారు రూ.100 కోట్లుగా ఉంటుందని హైడ్రా పేర్కొన్నది. గత రెండు దశాబ్ధాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీ హిల్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిందని హైడ్రా తెలిపింది. పిల్లా సత్యనారాయణ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించి, ఫేక్ ఇంటి నెంబర్ క్రియేట్‌చేసి అందులో నర్సరీ నడుతున్నాడనీ, ఆయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్టు హైడ్రా అధికారులు వివరించారు. ఆ భూమిని జీహెచ్ఎంసి పలు మార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించాడు.స్టేటస్‌కో ఉంటుండగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు.నర్సరీ నడపరాదు. కానీ, అక్కడ అనుమతిలేని పెద్దుల నిర్మాణాలు, నర్సరీ వ్యాపారాన్ని నిర్వహిచారు.జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. లేఅౌట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు. నర్సరీ నడుపుతున్న సత్యనారాయణకు హైడ్రా నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది. గతంలో ఉన్న స్టేటస్‌కోను కూడా కొట్టేసి.. హైడ్రా తీసుకో బోయే చర్యలకు హైకోర్టు అనుమతినిచ్చిందని హైడ్రా అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లో కూల్చివేతలు హైడ్రా చేపట్టింది.

## కోదండరామ్‌పై మొసలి కన్నీరు

- దమ్మంటే కొదండను సిఎంను చేయాలి
- ఉస్మానియాకు వేయికోట్లు ప్రకటించాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్



**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లా డారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదండరాం పట్ల రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హీరోగా పెట్టి ఆహా నా పెళ్లంట సినిమా తీయాలని ఎద్దేవా చేశా రు. ఓయూకు వెయ్యి కోట్లు ఇవ్వాలన్నారు. కోదండ రామ్ సీఎం పదవికి రేవంత్ రెడ్డి కంటే అర్హుడుఅన్నారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపోయి కోదండరామ్‌కు సీఎం పదవి అప్పగించాలని సూచించారు. నేను రాజకీయాల్లోకి రియల్ ఎస్టేట్ దందాల కోసం రాలేదన్నారు. నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల కోసం పనిచేశానని స్పష్టం చేశారు. మా కష్టానికి, త్యాగానికి విలువ లేదా? ఎరుకుల బిడ్డ కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇస్తే అడ్డుకున్నారని అన్నారు. మేము కోదండరామ్ ను అడ్డుకోలేదు. మా గొంతుకోయడం కోసం కోదండరామ్‌ను రేవంత్ రెడ్డి అడ్డుపెట్టారన్నారు. కోదండరామ్ తో రేపు పొద్దున మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కోదండరామ్ ను నిలబెట్టాలని సవాల్ విసిరారు. కోదండరామ్ ను లిటిగేషన్ లో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. సీఎం కుర్చీని గౌరవించాలని అంటున్న రేవంత్ రెడ్డి మంత్రి పదవిని, వైస్ ఛాన్సలర్ పదవిని ఎందుకు గౌరవించడం లేదన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు- అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు. పార్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానా లు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు.

## ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్, మంత్రులు


- బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ
- రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి,డిప్యూటి సిఎం మల్లు భట్టి క్రమార్క, పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరులు ఢిల్లీ చేరుకున్నారు. బిసి బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చించనున్నారు. అలాగే సీనియర్ లాయర్, ఎంపి అభిషేక్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డిలతో చర్చిస్తారు. అలాగే మంగళవారం బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ర్యాలీలో సిఎం తదితర మంత్రులు పాల్గొంటారు. ఇకపోతే వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో వేసిన కేసులో ఇంప్లీడ్ కానుందని సమాచారం. రాష్ట్రపతి గవర్నర్‌కు పంపిన బిల్లుల ఆమోదంపై రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఆరు నెలల క్రితం బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దానిని గవర్నర్‌కు పంపగా.. ఆయన కేంద్ర హోంశాఖ ద్వారా రాష్ట్రపతికి పంపారు. తమిళనాడు, కేరళ కేసుల్లో తెలంగాణ కూడా ఇంప్లీడ్ కావాలని బా విస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టుద్వారా కేంద్రపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయ నిపుణులతో చర్చించనున్నట్టు- తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపిక చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఢిల్లీ వెళ్లారు. ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఈ మంత్రులకు పర్సనల్‌గా కాల్ చేసి ఢిల్లీకి రావాలని కోరారు. దీంతో వరంగల్ పర్యటనలో ఉన్న సీతక్క, కరీంనగర్ పాదయాత్రలో ఉన్న పొన్నం ప్రభాకర్ సహా మిగిలిన మంత్రులు హుటాహుటిన ఢిల్లీ బయల్దే రివెళ్లారు. అక్కడ న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీంకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేరళ, తమిళనాడు కేసులో ఇంప్లీడ్ కానున్నారు. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు- పూర్తి చేసింది.

## స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా ఉస్మానియా

మొదటిపేజీ తరువాయి..

యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీ నేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు.సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్‌పాటిల్,పీవీ నర్సింహారావుఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియాది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే..ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందిస్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది,గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం అన్నారు.



నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
EDITORIAL ఎడిటోరియల్
మంగళవారం
26- 08- 2025
4



## ఉల్లి లారీ బోల్తా: ట్రాఫిక్ జామ్

**సంగారెడ్డి- నేటి ప్రభాత సూర్య :** సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ శివారులో ఉల్లిగడ్డ లోడుతో వెళు తున్న లారీ బోల్తాపడింది. దీంతో ముంబై జాతీయ రహదారిపై ఆరు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి . ఆదివారం రాత్రి ఉల్లిలోడుతో వెళ్తున్న లారీ ఇస్నాపూర్ వద్ద అదుపుతప్పి నేషనల్ హైవేపై డివైడర్‌ను ఎక్కించడంతో బోల్తాపడింది. దీంతో లారీలోని ఉల్లి బస్తాలు రహదారిపై పడిపోయాయి. సోమవారం మధ్యాహ్నం అవుతున్నప్పటికీ లారీని అక్కడి నుంచి తీయలేదు. మరోవైపు రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నిదానంగా కదులుతుండటంతో ఓ అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. వాహనదారులు, యువత కలిసి డివైడర్‌పై నుంచి అంబులెన్స్‌ను రోడ్డు దాటించడంతో అది వెళ్లిపోయింది.

# సంపాదకీయం

## ఆర్థిక దివాళాపై ఎన్నాళ్లీ మౌనం !

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డు మెంబర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు. దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు.

మోడీ మొదలుకుని చంద్రబాబు, రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చున్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించ కూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు.

ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్ధత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు.

ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పుల కప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరుగా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు.

ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

## మేలుకోరే వారే నిస్వార్థులు



**నేటి ప్రభాత సూర్య డెస్క్ :** మంచి చెప్పేవారే మనవారు. మన మేలుకోరేవారు నిస్వార్థపరులు. మనం చెడిపోతే సంతోషించేవారు స్వార్థపరులు. ఇలాంటివారిలోనే అహంకారం నిండి ఉంటుంది. ఫల్గుణుడు, శ్రీకృష్ణుడు ఎంతోకాలం సన్నిహితులుగా మెలిగారు. రణరంగం మధ్యలో రథాన్ని నిలిపి గీతను బోధిస్తున్నప్పుడు పార్థసారథి తన చెలికాడే కదా... ఈయన చెప్పేది తానెందుకు వినాలని కౌంతేయుడు భావించి ఉంటే బహుశా మహాభారత -యుద్ధం సంభవించేదే కాదేమో! ధీరులు అంటే కండబలం ఉన్నవారు కానేకాదు. సమర్థులై, వివేకం కలిగినవారే ధీరులు. సమర్థత ఉంటే కార్యసాధకులవుతారు. అశోకుడి జీవిత చరిత్ర గమనిస్తే చకితులం అవుతాం. కండ బలంకన్నా అతడి మస్తిష్కం గొప్పది. అందువల్ల అతడెన్నో యుద్ధాలను జయించగలిగాడు. అతడి బలహీనత రాజ్యకాంక్ష. ఆలోచనలు మాత్రం గొప్పవి. జయాపజ యాలు ఇహానికి సంబంధించినవని శాంతిలోనే ధర్మం ఉందని గ్రహించాడు. అందుకే కళింగ యుద్ధంలో విజయం సాధించిన అనంతరం వివేకం మేలుకొని గౌతమ బుద్ధుడు చెప్పిన పథంలో నడిచాడు.

# బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

**న్యూఢిల్లీ-నేటి ప్రభాత సూర్య :** భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్ధాంతపరమైన నిబద్ధతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇష్టపికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరం ఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్థలపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్‌ఎస్‌ఎస్ మనిషి. అయితే ఏదైనా మోడీ ద్వయంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు.





### రాంమాధవ్‌కు అవకాశం దక్కేనా?

అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన లేకుండా అయ్యారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్న సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా కేంద్ర పార్టీలో ప్రమేయం లేకుండా పోయింది. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయ స్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. కర్ణాటక నుంచి యడియూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను తప్పించే క్రమంలో కేంద్రమంత్రి మంత్రి మండలిలోకి తీసుకున్నారు. పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపిలో యోగి ఆదిత్యనాథ్ విజయంతో, రేపు మోదీ వారసడుఉ అంటూ ప్రచారం సాగింది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహాయుద్ధంగా భావించే మోడీ ద్వయం ఇప్పుడు బిజెపి అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ఎవరిని తెరపైకి తెస్తారన్నది చూడాలి.

# ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి

### బోగస్ ఓట్ల ఏరివేత పక్కాగా సాగాలి



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరక్కపోవడం, దానిని తప్పనిసరి చేయక పోవడంతో ఓటర్ల జాబితా ఎప్పుడూ గందరగోళానికి, విమర్శలకు గురవుతోంది. బీహార్ వ్యవహారంలో ఇది విమర్శలకు దారితీసింది. ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రియ అభిసుపాలయ్యింది. చివరకు సుప్రీం జోక్యం చేసుకునే పరిస్తితి వచ్చింది. విపక్షాలు ఆందోళనతో పార్లమెంట్‌ను స్తంభించ చేశాయి. ఈ క్రమంలో పక్కా ఓటరు నమోదు ప్రక్రియ అన్నది సవాల్‌గా తీసుకోవాలి. గతంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినా అది ముందుకు సాగలేదు. ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపినా, బీహారల్‌లో విమర్శల పాలయ్యింది. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందించవచ్చు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగించేయాలి. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టడం ముఖ్యం. దేశం యావత్తూ ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగితే పంచాయితీ ఉండదు. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టాలి. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువంటి వాటికి చెక్ పెట్టే అవశం ఉంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తించవచ్చున్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించవచ్చు. ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే ఇతరరాష్టాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలి. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. వీటితో పాటు డబుల్ ఓటరు కార్డులున్న వారికి ఇప్పటికే సమాచారం అందించి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తారు.

# భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** భారత్‌తో గిల్లి కజ్జాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు.

2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు- వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు. శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనెట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు- గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు. గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూదిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హత న్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకు తీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను బలోపేతం చేస్తుందని చెప్పలేమన్నారు. అమెరికా అనుసరించే పాక్-అఫ్గాన్ పాలసీతో భారత్‌ను కూడా కలపడం ఇబ్బందికరమే అని తెలిపారు. వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోదీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని అనుకునేలా చేసతున్నారు. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతర సందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవసరం ఉంటుంది.

### భారత్‌తో గిల్లి కజ్జాలు కోరుకుంటున్న ట్రంప్



నేటి ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం
26-8-2025

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

- -ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- -ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- -ఆసుపత్రి లో వాటర్ ప్లాంట్ ప్రారంభం
- -డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం కృషి
- -ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి





**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 25):**

పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రూ 3.50 వేలు ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ ను ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ హాస్పిటల్ కన్న ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం కంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ హాస్పిటల్ లకు నిధులు ఎక్కువ కేటాయించి పేద ప్రజల ఎంతోమంది ప్రాణాలను కాపాడిన గణత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఫలితమే అని అన్నారు. చుట్టుముట్టు గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఏ ,నవీన్ కుమార్, వైద్యులు డాక్టర్ టి ప్రియాంక, కె మృదు ల, డాక్టర్ లలిత, నర్స్ భారతమ్మ, ఆంగోత్ స్వామి, డీఈవో వెంకటేష్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, రమావత్ శ్రీను నాయక్, ఆంగోత్ వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, మార్కెట్ డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, ఉప్పుల్ భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్, గౌరారం వెంకటరెడ్డి, రెడ్డి వెంకట్ రెడ్డి బ్రదర్స్, పాశం జయప్రకాష్, లిక్కి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కాపాడడమే మా లక్ష్యం : కేశంపేట సీఐ నరహరి

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు25) :**



కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం యాంటీ డ్రగ్స్, యాంటీ రాగింగ్ మరియు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట సీఐ నరహరి, ఎస్ఐ రాజ్ కుమార్, ఎంఈఓ కేశంపేట పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. సీఐ నరహరి మాట్లాడుతూ, "డ్రగ్స్ మరియు రాగింగ్ విద్యార్థి జీవితాన్ని నాశనం చేస్తాయి. వాటి నుండి దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలి. భవిష్యత్తు కోసం ఇప్పుడే జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. అలాగే, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు యాంటీ డ్రగ్ కమిటీ, యాంటీ రాగింగ్ కమిటీలను కాలేజీలో ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ విద్యార్థులలో సానుకూల దృక్పథం పెంపొందిస్తూ, సమాజంలో చైతన్యం కలిగించడానికి ఈ రకమైన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించనున్నట్లు సీఐ నరహరి తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం అభివృద్ధి దిశగా కృషి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూర్ నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 25):**





నందిగామ,కొత్తూరు ఉమ్మడి మండలలలో అభివృద్ధి కార్యక్రమాల పరంపరలో భాగంగా ఎమ్మెల్యే నందిగామ-కొత్తూరు మండలాల్లో సోమవారం పర్యటించారు. రంగాపూర్ చౌరస్తా సమీపంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి దగ్గర ఎన్‌హెచ్-44 (బెంగళూరు నేషనల్ హైవే) దాటడంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తిస్తూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కు వినతిపత్రం సమర్పించారు.ప్రజల సమస్యను వెంటనే పరిశీలించిన ఎమ్మెల్యే , "ప్రజల అవసరమే నా ప్రథమ కర్తవ్యం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం. ఫ్లైఓవర్ నిర్మాణానికి కృషి చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నందిగామ మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, నందిగామ మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ, నవపేట్ రవీందర్ గౌడ్ ,హిరమోని దేవేందర్, తోట శివకుమార్, జింకల జంగయ్య, నాగేష్, మహిపాల్, శేఖర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, తాటిగడ్డ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్, జ్ఞానేశ్వర్, రాధాకృష్ణ, శ్రీను నాయక్, నందిగామ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నేటి ప్రభాత సూర్య / నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25**



ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను వెంటవెంటనే ఆన్ లైన్ లో పొందుపరచాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి వారి మండలాలను సందర్శిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ బడులు తనిఖీ చేయాలన్నారు. అనంతరం మట్టి గణపతులను పూజించే విధంగా అవగాహన కలిగించేలా అదనపు కలెక్టర్లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టర్ఆఫ్‌పారిస్ విగ్రహాలవల్ల పర్యావరణా నికి ఎంతో హాని కలుగుతుందని అన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని చెప్పారు.

దీని ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారిమి అవుతామని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్,ఆర్డీవో రత్నకళ్యాణి,వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ అర్ ఆండ్ అర్ కాలనీలో అక్రమ రిజిస్ట్రేషన్లు

**నేటి ప్రబాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :**

మల్లన్నసాగర్ అర్ ఆండ్ అర్ కాలని ఎట్టిగడ్డ కిష్టపూర్ గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లను కులాల వారీగా పంచుకోవడం జరిగింది. కానీ తాజా మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి తన కొనుగోలు చేసుకునే ప్లాట్స్ నీ కావాలని ఎస్సీ ఎస్టీ వారివి రెడ్డి కాలనిలో ఇప్పించి కొందరికి మీకు ఇండ్లు ఇప్పిస్త మీరు కట్టుకునే స్థోమత లేదు అని కొన్ని, కొందరు అడ పిల్లలకు ప్లాట్స్ రావు గానీ నేను ఇప్పిస్తున్న ఐతే వాళ్ళ పేరుమీద ఉంటే మళ్ళీ ఇబ్బంది జరుగుతుంది.అని చెప్పడం జరిగింది.మరి ఎట్లా అని బాధితులు అప్పటి సర్పంచ్ ను అడుగుతే ఆడపిల్లలు పెళ్లి చేసుకొని పోతారు.వాళ్ళకి ఎంతో కొంత ఇస్తే వేరే వల్ల పెరుమీద రిజిస్ట్రేషన్ చేయుమని చెప్పి 4 ,5 లక్షలు ఒక్కో ప్లాట్ కు చెల్లించి మాజీసర్పంచ్ ప్రతాప్ రెడ్డి వారి అనుచరుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి తరువాత మాజీ సర్పంచ్ కుటుంబసభ్యుల పెరుమిదికి మార్చుకొని మొత్తం పదిహేను ప్లాట్స్ స్వాధీనం చేసుకొని ఉన్నాడు కొందరికి ఐతే ఇల్లు ఇస్త అని 5 లక్షలు తీసుకొని ఇప్పుడు మా డబ్బులు మాకు ఇవ్వ అని అడుగుతే పని కలేదు అధికారులకు ఇచ్చినం డబ్బులు ఇప్పుడు నేను ఏం చెయ్యాలి నా దగ్గర ఏం లేదు అని సమాధానం చెప్పి బెదిరింపులకు గురి చేస్తున్నాడు అదే గ్రామానికి చెందిన పంచాయితీ కార్మికుడి తల్లిగారి ప్లాట్ కూడా వారికి తెల్వకుండ ప్రతాప్ రెడ్డి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు ఇదే కాకుండా అదే గ్రామానికి చెందిన 29 మంది దగ్గర ఒక్కొక్కరి కి 5 లక్షలు తీసుకొని ఆర్డీవో డి డి కట్టుమన్నాడు అని వసూలు చేసుకొని ఇప్పుడు ఇండ్లు



లెవ్వు ఏవీ పనులు కాలేదు ఆర్డీవో మరిండు అని డబ్బులు కూడా ఈగ రావు అని మాట మార్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు బాధ పడుతున్నారు.

# నిర్మల్‌లో జర్నలిస్టుల నిరసన.. ఇళ్ల స్థలాల కోసం పోరాటం ఉధృతం

### 29న కలెక్టరేట్ ఎదుట ముట్టడి విజయవంతం చేయండి

**నేటి ప్రభాత సూర్య / నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25**







నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు తమ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో జిల్లాలోని మొత్తం 18 మండలాల తాసిల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించి, తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య మాట్లాడుతూ సమాజంలో ప్రజల సమస్యలను, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పల్లెల నుంచి పట్టణాల వరకు 24 గంటలూ శ్రమిస్తూ ప్రజాసేవలో ఉన్నప్పటికీ, తమకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ సహకారం అందకపోవడం వల్ల తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, యూనియన్‌లోని జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో ఇప్పటికే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని గుర్తు చేస్తూ, అదే తరహాలో నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఆయా మండల కేంద్రాలతో పాటు నిర్మల్ పట్టణంలో కూడా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29వ తేదీన జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలోని మొత్తం జర్నలిస్టులు పాల్గొంటారని భూమయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జర్నలిస్టులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టుల కుటుంబాలకు నివాస అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ నిరసన కార్యక్రమం మరోసారి నొక్కి చెప్పింది. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ డి యోగేష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి జల్ద మనోజ్, సభ్యులు డిఎస్ మధు, శివరాజూ కుమార్, లింగేశ్వర్, వరప్రసాద్,రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఝురి బి గ్రామంలో డా. అన్నాభావు సాఠె 105వ జయంతి వేడుకలు

**నేటి ప్రభాత సూర్య / ముధోల్‌నియోజకవర్గంఇంచార్జ్ఆగస్టు 25**



తానూర్ మండలం లోని ఝురి బి గ్రామం లో డా అన్న భావు సాటే జయంతి ముందుగా గ్రామస్తులంతా మాజీ సర్పంచ్లు ఎంపీటీసీ ఉపసర్పంచ్లు వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి కార్యకర్తలు డా అన్న భావు సాటే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనె కళ్యాణ్ మరియు క్రాంతి సేన రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం భలేరావు డా. అన్నభావు సాటే మహాత్మావుల యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి విగ్రహానికి నివాళులు అర్పించారు అనంతరం డా అన్న భావు సాటే జెండాను ఆవిష్కరించారు. అనంతరం లహుజి సాల్వే జెండాను గ్రామ కార్యదర్శి జాదవ్ విక్రం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను మాజీ రిటైర్డ్ ఏఆర్ ఎస్సై చిలింకర్ గంగాధర్, మాజీ రిటైర్డ్ ఉపాధ్యాయులు గోరేఖ శంకర్, క్రాంతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రబాన్ గణపతి జెండాను , సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ కుంటాల గజ్జరం,ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కుబేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనె కళ్యాణ్ మాట్లాడుతూ డా. అన్న భావు సాటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వారు కోరారు. ప్రతి ఒక్కరు కూడా ఐక్యమత్యంగా ఉండి ఏదైనా సాధించవచ్చని వారు కొనియాడారు. క్రాంతి సేనా రాష్ట్ర అధ్యక్షులు ఉత్తంభాలేరావు మాట్లాడుతూ ఒకటి నారా రోజుల్లోనే డా అన్న భావు సాటే, బడికి వెళ్లి మనకు సాహిత్యాన్ని అందించి మన రాష్ట్రంలోనే కాకుండా వేరే దేశాలలో రష్యాలో కూడా డా అన్న భావు సాటే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందంటే మన యొక్క గొప్పతనం ఎంత ఉందని ఆయన కొని ఆడారు. హిందవి స్వరాజ సంస్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ గారి యొక్క చరిత్రను పవడా రూపంలో రష్యాలో మన డా అన్న భావు సాటే చరిత్రను మొట్టమొదటిసారిగా బయటకు తీయడం జరిగింది ఒక పాట రూపంలో పవాడ రూపంలో మన సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుపడాలి మంచి దారిలో వెళ్తున్న వ్యక్తిని మంచి దారినే ఎంచుకోండి ప్రతి ఒక్కరు చెడు గారిని ఎవరు కూడా ఎంచుకోవద్దని అయన కొనియాడారు. ఎవరు కూడా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వారు సమాజ సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు కదం గోవిందరావు పటేల్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మేకల దేవదాస్, బి ఎస్ ఎస్ టి వి సినిమా డైరెక్టర్ కొత్తూరు శంకర్ మాజీ ఎంపీటీసీ జె.శివదాస్ మాజీ సర్పంచ్ బాబన్న, మాజీ ఉపసర్పంచ్ చాంద్ పాషా, మాజీ గ్రామ కో ఆప్షన్ సభ్యులు సగ్గం దిగంబర్, సొసైటీ డైరెక్టర్ సాయినాథ్, మచ్కురి గంగాధర్ ఆసం మాధవ్, జల్లేవార్ సాయినాథ్, కిసాన్ యూత్ సభ్యులందరూ, శివసేన సభ్యులందరూ అంబేద్కర్ సంఘం సోదరులు, బంసోడె గౌతం , గ్రామ పెద్దలు యువకులు మహిళలు డా అన్న భావు సాటే గ్రామ కమిటీ అధ్యక్షులు గైక్వాడ్ చంద్రకాంత్ ఉపాధ్యక్షులు గైక్వాడ్ ఆకాష్ లహుజీ సేన యూత్ సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం- పర్యావరణ సమతుల్యత కాపాడుదాం

**బూడిద రామ్ రెడ్డి**





ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య,జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 25)

పర్యావరణ సమతుల్యత కాపాడాలనే ఒక మంచి ఆలోచనతో రసాయనాల ద్వారా తయారుచేసే విగ్రహాలను కాకుండా సమస్త జీవరాశికి ఎటువంటి నష్టం కలగకూడదనే మంచి ఆలోచనతో దాదాపుగా 1500 వినాయక విగ్రహాలను బిఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా బూడిద రామ్ రెడ్డి వివిధ గ్రామాల ప్రజలకు ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రం ఓం చౌరస్తా వద్ద ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ నర్సింహ్మారెడ్డి, ఎస్ ఐ సాయినాథ్, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఉప్పరగూడ ఉపసర్పంచ్ బూడిద నరసింహ్మారెడ్డి , తులేకలాన్ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, మడుపు గోపాల్ ,గోరిగి రమేష్, మంగ ఐలేష్ ,రామ్ రెడ్డి, గుడ్డేటి శేఖర్ యాదవ్ ఎలుగపెల్లి శ్రీరాములు, చంటి, బోసుపల్లి హరికృష్ణ, మడుపు వివేకానంద పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా

షాబాద్: నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 25)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణేష్ నవరాత్రుల వేడుకల సందర్భంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా అందించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 27-08-2025 నుండి 06-09-2025 వరకు నిర్వహించబోయే శ్రీ గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా మరియు దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు ఉపముఖ్య మంత్రి వర్యులు విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్కకి యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ షాబాద్ మండల అధ్యక్షుడు పాను గంటి సురేందర్ మాట్లాడుతూ... ప్రతి ఏటా గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ బిల్లుల కోసం ఇబ్బందులు పడేవారు ఈసారి ప్రభుత్వం ఉచిత విద్య సరఫరా చేయడం అభినందనీయం. మరియు నవరాత్రి వేడుకల్లో భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పోలీస్ స్టేషన్లో పర్మిషన్ తీసుకొని మండపాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడుగా మరోసారి ఓరుగంటి యాదయ్య నియామకం

తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య, (ఆగస్టు 25)



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి సభ్యులుగా ఓరుగంటి యాదయ్య గారిని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు . సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివ రావు గారిని రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతోపాటు 101 మందిని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో రంగారెడ్డి జిల్లాకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ, రాగన్నగూడకు చెందిన ఓరుగంటి యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతో పాటు రంగారెడ్డి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలతో పాటు కార్మిక వర్గ సమస్యల పైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని అన్నారు. అవినీతి, పర్యావరణం, మత్తు పదార్థాల పైన సదస్సులు నిర్వహించి ప్రత్యేక ఆందోళన పోరాటాలు చేపడుతామని అన్నారు. మహాసభలో చేసిన తీర్మానాల అమలు కోసం కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో విద్యార్థులు యువజన, మహిళ సమస్యల పైన ప్రత్యేక కేంద్రీకరణ చేస్తామని ఓరుగంటి యాదయ్య అన్నారు.

## ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించొద్దు

- ప్రజాపాలన కాదు ప్రజలను దూరం చేసే పాలన
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామేల్



ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (అగస్ట్ 25)

సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఇబ్రహీంపట్నంలోనే నూతన భవనం నిర్మించాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజలకు పరిపాలన దూరం చేస్తుందని అన్నారు. ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మంకాలకు తరలించే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలను పెంచే ఆలోచన మానుకొని ఆధునికీకరణ పేరుతో ఇతర ప్రాంతాలకు తరలించటం సరైనది కాదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం, మంచాల యాచారం మండలాల ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను అందిస్తున్న కార్యాలయాన్ని వేరే ప్రాంతాలకు తరలించొద్దన్నారు. ఇబ్రహీంపట్నం పాత బస్టాండ్ లో అసంపూర్తిగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని తక్షణమే పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ ల ద్వారా వందల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని కానీ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. వృద్ధులు మహిళలు మారుమూల గ్రామాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి స్పందించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తరలించకుండా యధావిధిగా కొనసాగించేటట్లు చూడాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని పార్టీలను కలుపుకొని ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ బుగ్గరాములు, పంది.జగన్, మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష్, పార్టీ నాయకులు ఏర్పుల వీరేశం, పోచమని కృష్ణ, యెలామోని స్వప్న, ప్రభుదాసు, నరసింహ, విగ్నేష్ రాఘవేందర్,గణేశ, యాదగిరి, డాక్యుమెంటు రైటర్స్ అధిల్, అరవింద్ రెడ్డి, వెంకటేష్,నరహరి, ముకేశ్, సతీష్, మహేష్, రాజు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం






రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ -నేటి ప్రభాత సూర్య, (ఆగస్ట్ 25)

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (74) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ- 38, ఇతర శాఖలకు -36, మొత్తం 74 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్





నేటి ప్రభాత సూర్య / ముధోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆగస్టు 25

భైంసాలో విద్య భారతి కాలేజిలో తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ మాట్లాడారు.

తక్షణమే విద్యార్థులకు సరైన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ 8 వేల కోట్లు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫస్ట్ విడత లేదా సెకండ్ విడత మూడో విడత డిసెంబర్ లో విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ ప్రభుత్వాన్ని కోరారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను విద్యార్థులు తమ చదువులను ముందుకు కొనసాగించుకోలేక మధ్యలోనే చదువును మానేస్తున్నారు ఎందరో చదువుకునే గ్రామీణ విద్యార్థులు తమ చదువులను ముందుకు కొనసాగించుకోలేక మధ్యలోనే చదువును మానివేస్తున్నారు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ గురించి అవస్థలు పడుతున్నా ప్రైవేట్ మరియు గవర్నమెంట్ విద్యార్థులకు దయచేసి ప్రభుత్వం న్యాయం చేసే విద్యార్థులకు విధంగా ఆదుకుంటారని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ డిమాండ్ చేశారు గత మూడు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్మెంట్ కొన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు మరియు జూనియర్ కళాశాలలు యజమానులు త్రివాంగ ఇబ్బందులు పడుతున్నారు దయచేసి విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నాను. జిల్లాలోని ఉన్నంటి వంటి అన్ని కళాశాలలు విద్యార్థులు న్యాయం చేయాలని ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్,భైంసా మండల అధ్యక్షులు దోత్రి గోవింద్ కళాశాలలు విద్యార్థులు పాల్గొన్నారు

## రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

నేటి ప్రభాత సూర్య / ముధోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆగస్టు 25

రాజకీయాలకతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. సోమవారం భైంసాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒక్క 103మంది లబ్ధిదారులకు 23లక్షల 63 వేల రూపాయలు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు అనారోగ్యం బారిన పడితే ప్రభుత్వం తరఫున సహాయం అందించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ధ్యేయమన్నారు. ఇందులో ఎ లాంటి రాజకీయాలకు తావు లేదని ప్రజలు నేరుగా వచ్చి తమ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా వేలాది చెక్కులను 20 నెలల కాలంలో అందించడం జరిగిందన్నారు. సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జిమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పేద ప్రజల సంక్షేమమే తన ధ్యే%శ్రీ%యమని విద్య, వైద్యం, సాగు నీరు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలని సంక్షేమ ఫలాలు అర్హులైన పేదవారికి అందించడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండలాల అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మారెడ్డి, లక్ష్మారెడ్డి, పోతన్న, నాయకులు సురేష్ జాధవ్, గణేష్ పటేల్, మాజీ సర్పంచ్ సచిన్, రాము, దిగంబర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## బాధ్యతలు స్వీకరించిన విద్యుత్ అధికారి పి సుధీర్



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 25):

యాచారం నూతన మండల విద్యుత్ అధికారి పి సుధీర్ బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ నుండి యాచారం కు బదిలీ అయ్యారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇబ్రహీంపట్నం ఏడి సీతారాములతో కలిసి మండల పరిధిలో నంది వనపర్తి గ్రామంలో నూతన 11 కెవి లీడర్ సరస్వతి దేవాలయం దగ్గర ఎస్ ఎస్ చార్జింగ్ తో పనులను ప్రారంభించారు. యాచారం బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఏడితో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని అన్నారు. పేద ప్రజలకు విద్యుత్ విషయంలో వేగంగా పనులను చేయడానికి కృషి చేస్తానని విలేకరులతో చెప్పారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా రాందేవ్ బాబా జన్మదిన వేడుకలు

**కొత్తూరు నుండి శివరాంపల్లి వరకు పాదయాత్ర**



కొత్తూరు, ప్రభాత సూర్య (ఆగస్టు 25)

కొత్తూరు మున్సిపాలిటీలోని రాందేవ్ సేవా సమితి అధ్యక్షులు అరవింద్ మీర్జా ఆధ్వర్యంలో రాందేవ్ బాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి. కొత్తూరు మున్సిపాలిటీ నుండి 300 మందితో పాదయాత్ర కొనసాగించిరు. ఈ యాత్ర 18 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్రలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాలు. ఏర్పాటు చేసినట్లు అరవింద్ మిర్జా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, దేదిచ్, సజ్జలల హీరోలాల్, బాన్వార్లల్, మనోజ్ పవన్. కలరం, పూఖరాజ్, దినేష్. జానీ, హనుమాన్. మూలారం. రమాకాంత్. సర్వనాశనం పాల్గొన్నారు.

## ఆర్ ఓ ప్లాంట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 25)

నియోజకవర్గంలోని దండు మైలారం, యాచారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆధునిక ఆర్ ఓ ఫిల్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. సోమవారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి ఈ ఆర్ ఓ వాటర్ ప్లాంట్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలి

**ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్**

నేటి ప్రభాత సూర్య నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25



ఖానాపూర్ : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశంలో చేస్తున్న ఉద్యమానికి అందరూ మద్దతు ఇవ్వాలని ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లా డుతూ రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు అందజేసిన ఓటు హక్కును బిజెపి అగ్ర నాయకులు కాల రాస్తున్నారని ఆరోపించారు. ఓట్ చోరీ విధానంలోనే బిజెపి కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిందని బిజెపి నాయ కుల ఓట్ చోరీ వివరాన్ని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సాక్షాదారులతో సహా బయటపెట్టారన్నారు. రాహుల్ గాంధీ వెల్లడించిన బిజెపి నాయకుల ఓట్ చోరీ వ్యవహారాన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు.

## కరాటే కేవలం క్రీడ మాత్రమే కాదు .. మహిళలకు రక్షణ కవచం

- మహిళలకు రక్షణ కరాటే
- షాద్‌నగర్ విద్యార్థిని బ్లాక్ బెల్ట్ సాధన పలువురి అభినందనలు

షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 25):



షాద్‌నగర్ పట్టణానికి చెందిన డాకన్నగారి శ్రీనివాస్ కుమార్తె, 8వ తరగతి విద్యార్థిని మీనాలీక కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించి పట్టణ ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. యాదవ బూడోకాన్ కరాటే క్లబ్, మాస్టర్ సాయినాథ్ ఆధ్వర్యంలో రామకృష్ణ థియేటర్‌లో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీల్లో ఆమె బ్లాక్ బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందిస్తూ "మహిళలకు కరాటే శిక్షణ అవసరం, ఇది రక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఆరోగ్యానికి తోడ్పడుతుంది. జ్ఞాపకశక్తి, ఉత్సాహాన్ని పెంచుతుంది." అని అభిప్రాయపడ్డారు. మీనాలీక విజయంపై తండ్రి డాకన్నగారి శ్రీనివాస్‌ను స్థానికులు, కాలనీవాసులు, పట్టణ నాయకులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ముధోల్ సిఐ జి. మల్లేష్





నేటి ప్రభాత సూర్య / ముధోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆగస్టు 25

పండుగలను ప్రజలు సోదర భావంతో కలిసిమెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని ముధోల్ సిఐ జి. మల్లేష్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ పండుగ సందర్భంగా శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగులను హిందు,ముస్లిం సోదరులు సోదర భావంతో జరుపుకోవాలని సూచించారు. గణనాథుడు నిమ్మజనం ప్రశాంతంగా సాగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బిట్ల పెర్సిస్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్, బి డి సి అధ్యక్షులు విట్టల్, వెంకటేష్,మాజీ వైస్ ఎంపీపీ ఎజాజ్ ఉద్దీన్,మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, మాక్దూమ్, మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఉప సర్పంచ్ మోహన్ యాదవ్,నాయకులు కిషన్ పటేల్, ఖాలీద్ పటేల్, రావుల గంగారెడ్డి, కోరి పోతన్న, కిషన్ పాతంగే,జీవన్, అజీజ్,ప్రజా ప్రతినిధులు గణేష్ మండపం నిర్వహకులు, హిందు ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



నేటి ప్రభాత సూర్య / నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25

రాజకీయాలకతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. సోమవారం భైంసాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒక్క 103మంది లబ్ధిదారులకు 23లక్షల 63 వేల రూపాయలు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు అనారోగ్యం బారిన పడితే ప్రభుత్వం తరఫున సహాయం అందించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ధ్యేయమన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని ప్రజలు నేరుగా వచ్చి తమ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా వేలాది చెక్కులను 20 నెలల కాలంలో అందించడం జరిగిందన్నారు. సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జిమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పేద ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని విద్య, వైద్యం, సాగు నీరు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలని సంక్షేమ ఫలాలు అర్హులైన పేదవారికి అందించడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండలాల అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మారెడ్డి, లక్ష్మారెడ్డి, కోరి పోతన్న, నాయకులు సురేష్ జాధవ్, గణేష్ పటేల్, మాజీ సర్పంచ్ సచిన్, రాము, దిగంబర్ పటేల్ పాల్గొన్నారు.

## నిజ నిర్ధారణలు పరిశీలించి తప్పు చేయని ఏఈని సర్వీస్‌లో తీసుకోవాలి

జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్

నేటి ప్రభాత సూర్య / ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆగస్టు 25



ముధోల్ :మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో రోడ్డు నిర్మించకుండానే నిధుల స్వాహా చేశారని వచ్చిన అభియోగాలను పునఃపరిశీలించి ఏ తప్పు చేయని ఏఈని వెంటనే విధుల్లో తీసుకోవాలని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు.సోమవారం రోడ్డు వ్యవహారం పై వాస్తవ పత్రాలను చూపుతూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.నిధులు స్వాహా అయినట్లు వచ్చిన తప్పుడు ఆరోపణల్లో ఎలాంటి వాస్తవంలేదని సరైన పత్రాలను చూపిస్తూ వాస్తవాలను తెలిపారు.నిరుపేద కుటుంబం నుండి వచ్చి కొత్తగా ఉద్యోగంలో చేరిన ఉద్యోగిపై చేయని తప్పుకి శిక్ష విధించడం సరి కాదని ఉన్నతాధికారులు గమనించాలని పేర్కొన్నారు. అవాస్తవంగా వచ్చిన ఆరోపణలకు తప్పుదోవ పట్టిస్తున్న పలువురు నాయకులను శిక్షించాలని, అదేవిధంగా పార్టీ నుండి బహిష్కరించాలని కోరారు.ఎన్నో లక్షల రూపాయల చేసిన పనులకు ఆన్లైన్‌లో ఎఫ్ టి ఓ ఇప్పటి వరకు నమోదు చేసుకోలేదని చేయని పనికి ఎలా ఆన్లైన్ చేసుకుంటామన్నారు. అభివృద్ధి పట్ల ఎంతో చిత్త శుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. తాము ప్రభుత్వానికి ఎలాంటి మచ్చ రాకుండా వ్యవహరిస్తున్నామన్నారు. ప్రభుత్వ దిశా నిర్దేశంతోనే ముందుకెళ్తున్నా మే తప్పు ఎలాంటి బూటకపు వ్యవహారాలకు పాల్పడటంలేదని వెల్లడించారు.ఈ వ్యవహారంలో ఎలాంటి అవినీతి జర గలేదని సంబంధిత శాఖ అధికారులు నిజ నిర్ధారణలు నిరూపించి సాటి ఉద్యోగుడిని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నగర్‌లో ఘనంగా అన్నాభావు సాఠె జయంతి



వేడుకల్లో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే

నేటి ప్రబాత సూర్య ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆగస్టు 25

ముధోల్ మండలంలోని సరస్వతి నగర్లో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నాభావు సాఠె 105వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని సాఠె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నాభావు సాఠె కష్టపడి విద్యాజ్ఞానాన్ని ఆర్జించి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కవి,రచయితాగా గుర్తింపు పొందారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడి బలహీనవర్గాల్లో చైతన్యం కోసం పాటుపడిన, అన్నభావు సాఠె గారిని అందరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే విన్నవించగా గ్రామ%శీ%లోని హనుమాన్, మందిరాల మంజూరూ కొరకై కృషి చేస్తానని, గ్రామంలో ఉన్న సిసి రోడ్డు , డ్రైనేజీ, నీటి సమస్యలు , మరియు పొలంకు వెళ్లే రోడ్లను, పాఠశాల మరమ్మత్తు కొరకై కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి కొరకు దశలవారీగా పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మి నర్సా గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సాయిరాం, మాజీ సర్పంచ్ శ్యామ్ రావు, రామ్ చందర్, మాజీ ఎంపీటీసీ ఆత్మ స్వరూప్, దేఓజి భూమేష్, బిజెపి నాయకులు సూర్యవంశి శ్రీధర్, స్థానిక నాయకులు మనోహర్, ప్రకాష్, సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో బిఆర్ఎస్ నాయకుల సమావేశం





మంచిర్యాల నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 25:

చెన్నూరు నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం శుక్రవారం క్యాతన్‌పల్లి గ్రామంలోని స్వగృహంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. మొదటగా, "మంచిగుండె" పేరుతో కొత్త కార్యక్రమాన్ని ఈ నెల 28వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని కలుస్తూ, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాల లబ్ధులు, ఇంకా అందని ప్రయోజనాలు, సమస్యలు, ఫిర్యాదులను సేకరించి వాటిని 10వ తేదీన జిల్లా కలెక్టర్‌కు అందించేందుకు నిర్ణయించారు. రెండవ అంశంగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్ నుండి వచ్చిన బిఆర్ఎస్ యువనేత అనిరుధ్ రెడ్డి తన బృందంతో కలిసి కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో రూపకల్పన చేసిన "మంచిగా ఉండే" కాన్సెప్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ సందర్భంగా వాలంటీర్ల నియామకం, ఫిర్యాదుల స్వీకరణ విధానం, ప్రజలతో అనుసంధానం వంటి అంశాలను వివరించారు. ఈ సమావేశానికి మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గారు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## రైతులకు పంట నష్టపరిహారం మంజూరు చేయాలి



తహసిల్దార్‌కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

నేటి ప్రభాత సూర్య / నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25

రైతుల పంట నష్ట పరిహారం- రుణమాఫీ-కొత్త పెన్షన్లు-ఇళ్లు మంజూరు చేయాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలానికి చెందిన రైతులు, కార్మికులు, నిరుపేద ప్రజల జీవనోపాధి మొత్తం వ్యవసాయం-దినసరి కార్మికులపై ఆధారపడి ఉంది. మొన్నటి వర్షాభావం, తుఫానులు, ఇతర సహజ విపత్తుల కారణంగా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో పంట నష్ట పరిహారం, ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోయిన రైతులకు న్యాయమైన పరిహారం మంజూరు చేయాలని కోరారు. రుణమాఫీ, చిన్న, మధ్య తరహా రైతులు అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అర్హులైన రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలని, వృద్ధులు-వికలాంగులు- ఇతర అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసి వాటి చెల్లింపులు త్వరగా ప్రారంభించగలరని అన్నారు. ఇల్లు లేని కుటుంబాలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోరిపోతన్న, మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్, నాయకులు మోహన్ యాదవ్, తాటివార్ రమేష్, ధర్మపురి శ్రీనివాస్, లడ్డు పోతన్న, బత్తిని సాయినాథ్, జీవన్, మేత్రి సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహశీల్దార్‌కు వినతి



నిర్మల్ నేటి ప్రభాత సూర్య / ముధోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆగస్ట్ 25

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ముధోల్ శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ శ్రీలతకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రజల సమస్యలు, సామాజిక అంశాలు, ప్రభుత్వ పథకాలను సమాజానికి చేరవేయడంలో పాత్రికేయులు నిరంతరం కృషి చేస్తున్నారు. పల్లెల నుండి పట్టణాల వరకు 24 గంటలూ శ్రమిస్తూ ప్రజాసేవలో అహర్నిశలు కృషి చేస్తున్నప్పటికీ, ఇళ్ల స్థలాల విషయములో ప్రభుత్వ సహకారం అందించడం లేదన్నారు. ప్రభుత్వం పెద్ద మనస్సుతో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు షఫీ ఉల్లాఖాన్, పీసర శ్రీనివాస్ గౌడ్, కోలేకర్ పోతాజీ, లోలం భూమన్న, డోంగ్రే చంద్రమణి, విజయ్, రాహుల్ ,సునీల్ ,రాజేశ్వర్ ,నాగేష్,గంగారెడ్డి, ఎమ్ ఏ ఖాలిక్, శరత్, నాగేష్,జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కమిషన్ విడుదల చేయండి

తహసిల్దార్‌కు డీలర్ల సంఘం వినతి



నేటి ప్రభాత సూర్య / ముధోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆగస్టు 25

గత ఐదు నెలల నుండి పెండింగ్ ఉన్న కమిషన్ విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రమైన ముధోల్ లో డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా డీలర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ఐదు నెలల నుండి కమిషన్ రాకపోవడంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. మూడు నెలల రేషన్ ను అందించాలని ప్రభుత్వం ఆదేశించడంతో తాము ఉదయం ఏడు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ను వేరువేరుగా కాకుండా పాత పరిధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీలర్ల కమిషన్ ఒకేసారి విడుదల చేసి ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించండి

సబ్ కలెక్టర్ కి రేషన్ డీలర్ల వినతి పత్రం



నేటి ప్రభాత సూర్య / ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆగస్టు 25

భైంసా : తమ సమస్యలను పరిష్కరించాలంటూ భైంసా వ్యాప్త రేషన్ డీలర్స్ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ అజ్మీర సాంకేత్ కుమార్ కి వినతి పత్రం ను అందజేశారు గత ఐదు నెలలుగా తమకు రావాల్సినటువంటి బిల్లులు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీ ప్రకారం గౌరవ వేతనం లాంటి హామీలు నెరవేర్చక పోవడం గురించి కలెక్టర్ కి తెలిపారు కాగా ఈ వినతి పత్రం అందించిన వారిలో భైంసా రేషన్ డీలర్ అధ్యక్షుడు గోపాల్ దాస్,ప్రధాన కార్యదర్శి కుంట రాజేశ్వర్, సురేష్ , ఖలీద్, డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని




నేటి ప్రభాత సూర్య నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25

తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ద్వారా నిర్మల్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన రుమ్మోల్ల యోగిత 60మీ.మరియు 600 మీ.ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినికి మరియు అందుకు కృషి చేసిన పిఇటిలు కైలాస్ , శ్రీనివాస్ లను ప్రబంధకారిణి సభ్యులు, ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపొందిన విద్యార్థిని ఈనెల 30,31 వ తేదీ లలో మహబూబ్ నగర్ లో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటుందని తెలియజేశారు.

## తిరుమలాపురం అంగన్వాడీలో అక్షరాభ్యాసం



చింతపల్లి -నేటి ప్రభాతసూర్య, (ఆగస్టు 25)
చింతపల్లి మండలం పలు గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం,గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో తిరుమలాపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్లో సోమవారం ఐదుగురు గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించామని ఈ కార్యక్రమం లో సిడిపిఓ సక్కుబాయి, రాజమ్మ, రమాదేవి, ఆయా, తల్లులు పిల్లలు ఇతరులు పాల్గొన్నారు.

## జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



నేటి ప్రబాత సూర్య ముధోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆగస్టు 25
ముధోల్ మండలంలోని తరోడ గ్రామానికి చెందిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అయినా లక్ష్మీ ఈశ్వర్ ప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తు అకాల మరణం చెందడంతో ముధోల్ నియోజక వర్గ ప్రజలందరికీ తీరని లోటు మేలుకొంది ఎన్నో ధైర్య సాహసాలు ప్రదర్శించి ఎంతోమంది జనాల ప్రేమభిమానాలు పొంది చివరికి మనకు దూరంగా స్వర్గలోకానికి చేరిన మన మహొూదారులకి తాలూకా ప్రజలందరికీ కన్నీటి వేడుకలు ఈరోజు ముధోల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబానికి పరామర్శించి ఎల్లప్పుడూ మీకు మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు .కొద్దిసేపు శాంతి బోధనలు పాటించి అమర్ హే అమర్ హే ఈశ్వర్ జి హమర్ హై శాంతి బోధనలు పాటించి పరామర్శించిన నాయకులు విలాస్ గాదేవర్ తరోడ గ్రామం మాజీ ఎంపీటీసీ గంగాధర్ బైంసా పట్టణ యువ నాయకులు రావుల పోశెట్టి గణపతి చిన్నయ్య యువ నాయకులు జాదవ్ రాజ్ కుమార్, పాల్గొని వారి కుటుంబాన్ని మనోధైర్యం కల్పించడం జరిగింది.

## రేషన్ డీలర్లకు కమిషన్ ఎప్పుడు ఇస్తారు?



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 25)
తెలంగాణా రాష్ట్ర రేషన్ డీలర్ల కమిటీ పిలుపు మేరకు సోమవారం చింతపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు పంబలి వెంకటయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ కు పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు 5 నెలలు రేషన్ పంపిణీ చేసిన రేషన్ డీలర్ల కమిషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిపి ఒకటే సారి ఇప్పించుట గురించి రిప్రజెంటేషన్ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో చింతపల్లి రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు పంబలి వెంకటయ్య , కార్యదర్శి దొంతం చంద్రశేఖర్ రెడ్డి కోశాధికారి బొడ్డు యాదగిరి గౌరవ అధ్యక్షులు కొక్కొండ్ల నారాయణ, పంగనూరు సాయిబా,పున్ రెడ్డి అశోక్ రెడ్డి,చెట్టిమల్ల నాగమణి, పొట్టుముతు గోవర్ధన్ ముద్దం వెంకటయ్య,ఉజ్జిని నర్సింహా రావు,రమావత్ కేశ్యనాయక్,గౌని పద్మ, పొగాకు రోజా, షేక్ రషీదాబేగం,దెంది సరిత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలకు యువనేత ప్రేమ్ కుమార్ గౌడ్ సౌండ్ బాక్సులు అందజేత



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 25):
షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామంలో పలు సంఘాలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ సేవా కార్యక్రమంలో భాగంగా ముందుకొచ్చారు. ఆరే కటిక సంఘం, బజరంగ్ దళ్ యూత్, వడ్డెర సంఘాలకు రూ.51,000 విలువ గల సౌండ్ బాక్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ రవీందర్ గౌడ్, నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఉదయ్ గౌడ్, మహ్మద్, యాదోజి, నిరంజన్, రాఘవేందర్, విజయ్, రాజు, లింగం యాదవ్, అనిల్, జంగిలి, వినోద్, పవన్, అచ్యుత్, వడ్డె రాజు, మల్లేష్, సంతోష్ గౌడ్, దశరథ్, శ్రీశైలం యాదవ్, మనీష్, సంతోష్, సురేష్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ "వినాయక చవితి ఉత్సవాలు గ్రామీణ ప్రాంతాలలో సామాజిక ఐక్యతకు ప్రతీక. ఈ వేడుకలను యువత స్ఫూర్తితో నిర్వహించి సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను నిలబెట్టాలి" అని తెలిపారు.

## ప్రకృతిని పరిరక్షిద్దాం.. ప్రాణాలను కాపాడుకుందాం




నేటి ప్రభాత సూర్య / నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25
మండల కేంద్రమైన ముధోల్లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో ఎన్ ఎస్ పీ సి (నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీలను) విజయ వంతంగా నిర్వహించారు. వేయికి పైగా విద్యార్థులు ఆన్లైన్లో పరీక్షరాశారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ కవి రచయిత వకుళాభరణం రాం నరేష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ ప్రారంభించారు. తదనంతరం వారు మాట్లాడుతు మానవుడి మేదస్సు వల్ల టెక్నాలజీ అభివృద్ధి చెందిందని అయిన కొన్ని పనుల వల్ల ప్రకృతికి హని జరుగుతుందని ఆశ పెరిగిన మానవుని వల్ల అడవులు అంతరిస్తున్నయని, చెట్లు తగ్గిపోతున్నాయని, భూతాపం పెరిగి మానవుడు అనేక ప్రకృతి వైపరిత్యాలు ఎదుర్కొంటున్నారని, అందుకే చెట్లను నాటాలని, సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ భూతానికి దూరంగా ఉండాలని అన్నారు. దీనిలో భాగాంగానే విద్యార్థులకు మట్టిగణపతులను తయారు చేయంచడం, పర్యావరణంపై పరీక్షలు నిర్వహించడము, నీటి సంరక్షిణ, వ్యర్థాలను వేరు చేయించడం, మొక్కలను నాటి%శ%చడం వంటివి విద్యార్థి దశనుంచే అలవాటు చేయించాలని, సేవ్ ద నేచర్ సేవ్ దలైఫ్" అనే నినాదంతో ఇలాంటి కార్యాక్ర మాలను, మా పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మట్టి 'వినాయకులను విద్యార్థుల చేత చేయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ చైర్మన్ భీమ్రావు దేశాయి, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్ల స్థలాల అక్రమ పట్టాను రద్దు చేయాలి

### నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



నేటి ప్రభాత సూర్య / నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25
బైంసా మండలం హంపోలి గ్రామంలో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను అక్రమంగా చేసిన పట్టాను రద్దు చేయాలనీ, అదే స్థలంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.రాజు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా జె రాజు మాట్లాడుతూ 1983లో వరదల కారణంగా 16/ఆ,16/ఈ,సర్వే నెంబర్ లోని ఐదు ఎకరాల పట్టా భూమిని కొని ఎస్సీ ఎస్టీ లకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగింది . ఆ భూమిలోని ఇండ్లను కూలగొట్టి, అక్రమంగా పట్టా చేయ డం జరిగింది. ఈ అక్రమ పట్టాను రద్దు చేయాలని తహసీల్దార్, ఆర్డిఓ లు, పై అధికారులకు నివేదికలు పంపిన ఇప్పటికీ రద్దు కాలేదని తెలిపారు. ఈ అక్రమ పట్టా చేసిన అప్పటి తహసీల్దార్ పైన చర్యలు తీసుకోవాలని, అక్రమ పట్టాను రద్దు చేయాలని, రద్దు చేసే వరకు సర్వే నెంబర్ 16/ఈ, 16/ఆ లను నిషేధిత భూముల జాబితాలో పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం హరిత గ్రామస్తులు విట్టల్, గంగారం, సాయినాథ్, బాబు, ఎల్లన్న, భోజన్న, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ విప్ నల్లాల ఓదెలుకు మందమర్రి ఆర్.ఎం.పి , పి.ఎం.పి వైద్యుల శుభాకాంక్షలు



మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య, ఆగస్టు 25:
చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ విప్ నల్లాల ఓదెలు గారు ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ యశోదా హాస్పిటల్లో చికిత్స పొందిన విషయం తెలిసిందే. వైద్యుల సమగ్ర సేవలతో ఆయన పూర్తిగా కోలుకొని, ఆరోగ్యంగా తన స్వగ్రామం మందమర్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం రోజున మందమర్రికి చెందిన ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు ప్రత్యేకంగా ఆయనను కలుసుకుని ఆరోగ్య పరిస్థితి గురించి మాట్లాడారు. ఈ భేటీకి. ఏటూరి సత్యనారాయణ గారు. ఆర్.ఎం.పి వైద్యులు రవికుమార్, ఆర్. వెంకటేష్, లింగన్న, నారా మేకల శంకరి, జరీగల రవి హాజరయ్యారు. వీరందరూ ఓదెలు గారికి భవిష్యత్తులో ఎల్లప్పుడూ ఆరోగ్యవంతుడిగా, ఉత్సాహంగా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ సందర్భంగా ఆయన వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో వైద్యులు మరియు స్థానిక ప్రజలు ఆయన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఓదెలు దంపతిగా ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ, ఇలాగే ఆయురారోగ్యాలతో శతమానం భవతి జీవించాలని కోరుకున్నారు. చెన్నూరు నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించిన నల్లాల ఓదెలు గారు ఇకపై మరింత ఉత్సాహంతో ప్రజల గడపగడపకు చేరుకుని ప్రజాసేవ కొనసాగించాలని స్థానిక ప్రజలు ఆకాంక్షించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ఆయా మండలాలలో గ్రామాల్లో ఈ నెల 26, మంగళవారం రోజున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని గజ్వేల్ విద్యుత్ శాఖ డీఈ ఆర్.భానుప్రకాష్ తెలిపారు. 132/32 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు గజ్వేల్ మండల పరిధిలోని బంగ్లావెంకటాపూర్, అహ్మదీపుర్, ధర్మారెడ్డిపల్లి, సింగాటం, బెజుగామ, వర్గల్ మండల పరిధిలోని మజీద్ పల్లి, నెంటూర్, రాయపోల్ మండల పరిధిలోని బేగంపేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. రైతులు, ప్రజలు విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలని కోరారు.

## థైక్వాండో నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలకు తోట శ్రీహర్ష ఎన్నిక



నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం,కటక్,ఒడిశాలో 2025 ఆగష్టు 28వ తేదీ నుండి సెప్టెంబర్ 2వ తేదీ వరకు జరిగే థైక్వాండో 4వ సబ్ జూనియర్ మరియు సీనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ 2025 పోటీలకు థైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట డిస్ట్రిక్ట్ నుండి దాతరపల్లి గ్రామం,గజ్వేల్ మండలానికి చెందిన తోట శ్రీహర్ష ఎన్నికవటం జరిగింది.దాతరపల్లి గ్రామం నుండి నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎన్నికవటం సంతోషంగా ఉంది అని, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అండ్ కోచ్ చింతకాయల స్వామి తెలియచేయటం జరిగింది.

## లెవీ పూర్తి చేయని మిల్లు పై చర్య ఖాయం

### పౌర సరఫరాల శాఖ డి టి మాచన రఘునందన్.

చింతపల్లి- నేటి ప్రభత సూర్య ఆగస్టు 25
సకాలం లో లెవీ పూర్తి చేయని మిల్లులను బ్లాక్ లీస్ట్ చేయడం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు. సోమవారం నాడు ఆయన చింతపల్లి నసర్లపల్లిలో ఉన్న రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..లెవీ బియ్యంను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయకపోతే సదరు మిల్లుకు వడ్లు కేటాయించడంలో ఆలోచించే పరిస్థితి తలెత్తే అవకాశం లేకపోలేదని రఘునందన్ అభిప్రాయపడ్డారు.



## అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

### గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నేటి ప్రబాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
తెలంగాణ రాష్ట్ర పరిపాలనలో అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసి శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది ఏళ్లలో కేసీఆర్ నాయకత్వంలో నెంబర్ వన్ స్థాయికి ఎదిగిన అనేక రంగాల్లో ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని పతనం అంచుకు తీసుకు వచ్చిందని విమర్శించారు. రాష్ట్రం ఏర్పాటు కాగానే మెజారిటీ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని స్థిరీకరించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ధ్రుడ సంకల్పంతో కేసీఆర్ గారు అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు ముఖ్యంగా వ్యవసాయాన్ని స్థిరీకరించేందుకు రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలోనే 24 గంటల నాణ్యమైన విద్యుత్తును పంట పొలాలకు ఉచితంగా అందించారన్నారు అదేవిధంగా కల్తీ లేని నాణ్యమైన విత్తనాల్ని ఎరువుల్ని సకాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళికతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి లాంటి గొప్ప ప్రాజెక్టు నిర్మాణంతో రైతాంగానికి సాగునీటి అవసరాలని తెలంగాణలో అన్ని గ్రామాల ప్రజలకు సురక్షితమైన మంచినీటి అవసరాలను తీర్చేందుకు కెసిఆర్ గారు అహర్నిశలు శ్రమించారన్నారు. దాని ఫలితంగానే తెలంగాణలో విపరీతమైన సాగు విస్తీర్ణం పెరిగి వరి సాగులో దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదిగిందన్నారు. కెసిఆర్ ఎంతో ముందు చూపుతో ఎరువుల విషయంలో అయినా పంట కొనుగోలు విషయంలో అయినా కరోనా లాంటి కష్టకాలంలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాల్ని గ్రామస్థాయిలోనే కల్పించడం జరిగిందన్నారు. మార్పు పేరుతో ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన మార్కు మార్పును రైతాంగానికి చూపిస్తుందన్నారు పదేళ్లుగా జాడాలేని ఎరువుల కోసం పడిగాపులు క్యూ లైన్లు పోలీస్ పహారాలు లాఠీ చార్జీలు ఇవాళ తెలంగాణలో నిత్య కృత్యమైనాయన్నారు. కెసిఆర్ హయాంలో కడుపునిండా తిని కంటినిండా నిద్రపోయిన రైతు తిరిగి నేడు అర్ధరాత్రి కరెంటు కోసం అటు ఎరువుల కోసం కాపలా కాసే పరిస్థితిని రేవంత్ సర్కార్ తీసుకువచ్చిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతంటే పట్టింపేలేదని వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనే లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రతి చోట ఎరువుల కోసం నిత్యం రైతాంగం అవస్థలు పడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తూ మొద్దు నిద్రపోవడం శోచనీయమన్నారు. కరోనా లాక్డౌన్ సమయంలో కూడా ఎక్కడ ఎరువుల సరఫరా విషయంలో కానీ పంట కొనుగోలు విషయంలో కానీ రైతుబంధు అమలు చేయడం విషయంలో కానీ ఎక్కడ చిన్న గ్యాప్ రాకుండా నిరంతరం కేసీఆర్ గారు పర్యవేక్షిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారని గుర్తు చేశారు. నేటి ప్రభుత్వం ముందు చూపు లేకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తూ వ్యవసాయాన్ని కుంటుపరిచే చర్యలకు దిగడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని ఇవాళ గ్రామాల్లో తిరిగి ఆర్థిక సంక్షోభం రావడానికి రేవంత్ ప్రభుత్వ మూర్ఖపు చర్యలే కారణమన్నారు. బడే బాయ్ చోటే బాయ్ బంధాన్ని నేను సుస్థిరం చేస్తానని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఎందుకు యూరియా విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సరైన సంప్రదింపులు జరపడం లేదని, ఎందుకు తగినంత యూరియా తీసుకురావడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. పుట్టినరోజు కానుకగా ఇచ్చేంత ప్రియంగా యూరియా బస్తా ను మార్చిన ఘనత రేవంత్ ప్రభుత్వానిదేనని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని వెంటనే యూరియా సరఫరా మెరుగు పరచాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో రైతుల చేతుల్లో ఈ ప్రభుత్వానికి చావుదెబ్బ తప్పదని హెచ్చరించారు.రైతులు ఒకవైపు ఎరువులు దొరకక బాధపడుతుంటే మరోవైపు రైతు కుటుంబాలలో డెంగీ,విష జ్వరాలతో లక్షలాది రూపాయల ఖర్చుతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థ అంతా చిన్నభిన్నం అయిందని తెలంగాణాలో ప్రతీ కుటుంబం ఈ ప్రభుత్వంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు..
ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు శివ కుమార్, ఉమర్, నిజామోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకున్న బజరంగ్ దళ్ కార్యకర్తలు





నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :

గోవులను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని గజ్వేల్ రాజీవ్ రహదారిపై బజరంగ్ దళ్ కార్యకర్తలు అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మీదుగా విశాఖపట్నం నుండి హైదరాబాద్ కు వెళ్తున్న కంటైనర్ వాహనంలో 98 గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న గజ్వేల్ బజరంగ్దళ్ కార్యకర్తలు వాహనాన్ని అడ్డగించి అందులో ఉన్న గోవులను (8 చనిపోయినవి, 90 బ్రతికివున్న) గోవులను పరిశీలించారు కంటైనర్ లో గాలి రాకపోవడంతో ఊపిరాడక 8 పశువులు మృతి చెందాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవులను హిందువులు గౌరవ పూజిస్తుంటే మరికొందరు ఓవులను అక్రమంగా రవాణా చేస్తూ చంపేస్తున్నారని ఆరోపించారు హైదరాబాదులోని ఆల్కబిర్ పరిశ్రమకు గోవులను తరలించి ఇతర దేశాలకు గోమాంశాన్ని సరఫరా చేస్తున్నారని ఇలాంటి సంఘటనను హిందువులు సహించరని వారు హెచ్చరించారు ప్రాణాలతో ఉన్న గోవులను ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ వద్ద ఉన్న గోశాలకు తరలించారు గోవులను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## గణేష్ మండపాలకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా

షాబాద్: నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 25)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణేష్ నవరాత్రుల వేడుకల సందర్భంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా అం దించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 27-08-2025 నుండి 06-09-2025 వరకు నిర్వహించబోయే శ్రీ గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా మరియు దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు ఉపముఖ్య మంత్రి వర్యులు విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్కకి యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ షాబాద్ మండల అధ్యక్షుడు పాను గంటి సురేందర్ మాట్లాడుతూ... ప్రతి ఏటా గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ బిల్లుల కోసం ఇబ్బందులు పడేవారు ఈసారి ప్రభుత్వం ఉచిత విద్య సరఫరా చేయడం అభినందనీయం. మరియు నవరాత్రి వేడుకల్లో భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పోలీస్ స్టేషన్లో పర్మిషన్ తీసుకొని మండపాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడుగా మరోసారి ఓరుగంటి యాదయ్య నియామకం

తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య, (ఆగస్టు 25)



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి సభ్యులుగా ఓరుగంటి యాదయ్య గారిని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియ జేశారు . సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లా పూర్ మండలం గాజులరామారంలో జరి గిన విషయం అందరికీ తెలిసిందే. ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివ రావు గారిని రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు 101 మందిని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో రంగారెడ్డి జిల్లాకు తుర్కయం జాల్ మున్సిపాలిటీ, రాగన్నగూడకు చెందిన ఓరుగంటి యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతో పాటు రంగారెడ్డి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలతో పాటు కార్మిక వర్గ సమస్యల పైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని అన్నారు. అవినీతి, పర్యావరణం, మత్తు పదార్థాల పైన సదస్సులు నిర్వహించి ప్రత్యేక ఆందోళన పోరాటాలు చేపడుతామని అన్నారు. మహాసభలో చేసిన తీర్మానాల అమలు కోసం కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో విద్యార్థులు యువజన, మహిళ సమస్యల పైన ప్రత్యేక కేంద్రీకరణ చేస్తామని ఓరుగంటి యాదయ్య అన్నారు.

## రాహుల్ గాంధీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలి

### ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్

నేటి ప్రభాత సూర్య నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25

ఖానాపూర్ : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశంలో చేస్తున్న ఉద్యమానికి అందరూ మద్దతు ఇవ్వాలని ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు అందజేసిన ఓటు హక్కును బిజెపి అగ్ర నాయకులు కాల రాస్తున్నారని ఆరోపించారు. ఓట్ చోరీ విధానంలోనే బిజెపి కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిందని బిజెపి నాయకుల ఓట్ చోరీ వివరాన్ని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సాక్షాదారులతో సహా బయటపెట్టారన్నారు. రాహుల్ గాంధీ వెల్లడించిన బిజెపి నాయకుల ఓట్ చోరీ వ్యవహారాన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు.

## కొల్గూర్ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



నేటి ప్రభాత సూర్య / గజ్వేల్ నియోజవర్గ ప్రతినిధి :

చేతన గ్రామీణ వికాస సేవా సమితి అందే వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల కొలుగూరులోని 130 మంది విద్యార్థులకు సోమవారం బ్యాగులు, పెన్నులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రణీత రాణి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని, విద్యార్థి దశ నుంచే కష్టపడతత్వాన్ని సామాజిక స్పృహను అలవర్చుకోవాలని చెప్పారు. కోల్గుర్ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణి చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. చేతన గ్రామీణ వికాస సేవాసమితి అధ్యక్షులు పోచయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, వారు చెప్పే విషయాలను జాగ్రత్తగా వినాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శివలింగం, ఉజ్వల, బాపురెడ్డి, సభ్యులు పరశురాం, సంతోష్, కనకరాజు పాల్గొన్నారు.

## హై కోర్టుకు "మాచన రఘునందన్" ప్రార్ధన

### పొగాకు నియంత్రణ కోసం లేఖ

చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 25)

"యువర్ లార్డ్షిప్, టైంలీ.. ఇంటర్వెన్షన్ కెన్ సర్వ్ యాజ్ బికాన్ ఆఫ్ హోప్" "ప్లీజ్.. సేవ్ స్టూడెంట్స్ యూత్ ఫ్రమ్ టుబాకో అడిక్షన్" అంటూ

నేషనల్ టుబాకో కంట్రోల్ "హీరో" పురస్కార గ్రహీత , పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని వేడుకున్నారు. విద్యార్థులు,యువత అవసరంగా పొగాకు ఉత్పత్తుల బారిన పడుతున్నారు.వారిని కాపాడండి అని దీనంగా అర్థించారు.



రాష్ట్ర వ్యాప్తంగా యువత పొగాకు ఉత్పత్తుల కు బలి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ హై కోర్టును ఆశ్రయించారు. 24 పేజీల లేఖ ను బేగంపేట్ ఎయిర్ పోర్ట్ పోస్ట్ ఆఫీస్ నుంచి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ స్కూళ్లు, కాలేజీల వద్ద సిగరెట్, పొగాకు ఉత్పత్తుల విక్రయాల నియంత్రణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్రపతికి లేఖ రాశానన్నారు.ఇప్పటికే రాష్ట్రపతి భవన్ అధికారులు ఆయా రాష్ట్రాలకు నిర్దేశాలు జారీ చేశారు.యువత పొగాకు ఉత్పత్తుల కు అలవాటు కాకుండా చిత్త శుద్ధి తో చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని,రాష్ట్రాల కు సూచించారు.కాగా రాష్ట్రపతి భవన్ నుంచి నిర్దేశాలు అందినప్పటికీ రాష్ట్రాలు ఆ దిశగా పెద్దగా ప్రయత్నం చేస్తున్న దాఖలాలు లేవు. దీంతో రఘునందన్ కోర్టు కు ఓ లేఖను ఇ మెయిల్ ద్వారా కూడా పంపారు. అయితే అదే లేఖను రిజిస్టర్డ్ పోస్ట్ చేయాల్సిందిగా కోర్టు రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ చేసి చెప్పారనీ ఈ మేరకు సోమవారం నాడు రఘునందన్ కోర్టుకు లేఖ పం పారు. పొగాకు ఉత్పత్తుల విక్రయాల నియంత్రణ తోనే విద్యార్థులు ,యువత సిగరెట్ లకు అలవాటు కాకుండా ఉంటారని రఘునందన్ అభిప్రాయపడ్డారు. సిగరెట్ల పై సుంకం అధికం చేయడం మాత్రమే తరుణోపాయం కాదు. స్మోకింగ్ వల్ల కలిగే అనర్థాలను అర్థం అయ్యేలా స్టూడెంట్స్ కు,యూత్ కి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ తన ప్రార్థన లో ధర్మాసనం ను వేడుకున్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ స్ట్రాటజిక్ ఇన్స్టిట్యూట్ ఫర్ పబ్లిక్ హెల్త్( సైఫర్) "నేషనల్ టుబాకో కంట్రోల్ హీరో" అవార్డ్ ను ఇటీవలే మాచన రఘునందన్ కు ప్రదానం చేసింది.

## అభయ హస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



నేటి ప్రబాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ అన్నారు, సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అభయ హస్తం మిత్రబృందం గౌరవ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాలు, పూజా సామాగ్రి అన్ని కలిపి ఒక చక్కని బ్యాగులో ప్రజలకు అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని మట్టి గణపతి విగ్రహాల వల్ల పర్యావరణానికి మేలు కలుగుతుందని అభయహస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత మట్టి గణపతి విగ్రహాలను అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే రెండు రోజులు వివిధ ప్రాంతాల్లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ అభయ హస్తం మిత్రబృందం అధ్యక్షుడు రావి కంటి చంద్రశేఖర్, కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, జగ్గయ్యగారి శ్రీనివాస్, నేతి శ్రీనివాస్, నంగునూరి విజయ్, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, సిరిపురం సత్యనారాయణ, ఎర్రం ప్రకాష్, బిల్దే సంతోష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల ప్రాథమిక స్థాయి టిఎల్ఎం మేళ నిర్వహణ



నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆదేశానుసారం మార్క్యూక్ మండల ఎఫ్ ఎల్ ఎన్ ప్రాథమిక స్థాయి టిఎల్ఎం మేళాని ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలోని ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యార్థులకు బోధన అభ్యసన ప్రక్రియలో ఉపయోగించే ఉపకరణాలను మేళాలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కుక్ మండల విద్యాధికారి వెంకట రాములు, సెక్టోరియల్ అధికారి రమేష్, స్థానిక పోలీస్ సబ్ ఇనస్పెక్టర్ దామోదర్, మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి బోధనా భ్యసన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు సమర్థవంతంగా ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా విరివిగా ఉపయోగిస్తూ విద్యార్థుల ప్రగతి పెంపొందించడానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. మండల స్థాయిలో ప్రదర్శించిన టి.ఎల్.ఎమ్ ల నుండి పది ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశం, శ్రీ శంకర్ రెడ్డి ,రిసోర్స్ పర్సన్లు, మరియు ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ మేళా లో విషయాల వారిగా తెలుగు లో ప్రథమ బహుమతి కె సంతోషిమాతా అంగడి కిస్టాపూర్, ద్వితీయ బహుమతి వి సంతోషి కుమారి వరదరాపూర్ ఆంగ్లములో ప్రథమ బహుమతి ఉమారాణి చేబర్తి,ద్వితీయ బహుమతి జె.శ్రీకాంత్ పాతూర్,గణితంలో ప్రథమ బహుమతి బి.కవిత వరదరాజపూర్, ద్వితీయ బహుమతి సీహెచ్ సుచిత పాములపర్తి,పరిసరాల విజ్ఞానం లో ప్రథమ బహుమతి వి.హారిక అంగడికిస్టపూర్ మరియు జె.శ్రీకాంత్ పాతూర్ గెలుపొందారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో సాంస్కృతిక పాల్గొన్న విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, మూడు వందల రూపాయల చొప్పున బహుమతి అందజేశారు.

## పాములపర్తి గ్రామంలో ఫీవర్ సర్వే: సిహెచ్ఓ సుధాకర్



నేటి ప్రభాత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :

పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం అని సిహెచ్ఓ సుధాకర్ అన్నారు.మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం రోజు ఏఎన్ఎం సుగుణ,అంగన్వాడి టీచర్ సుజాతతో కలిసి ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు,వైరల్ ఇతర వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలిచిపోయే ప్రదేశాలను గుర్తించి ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని,ఎక్కడపడితే అక్కడ చెత్త నిల్వ ఉంచకూడదని సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించారు.

## విత్తన గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



నేటి ప్రభత సూర్య/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్, చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా సిద్దిపేట జిల్లా హరితసేన కోఆర్డినేటర్ చెప్యాలా రాజేశ్వరరావు నేతృత్వంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ మర్కుక్ మండల కోఆర్డినేటర్ రాపోలు రాము గౌడ్ ఆధ్వర్యంలో అంగడి కిష్టాపూర్ గ్రామంలో సీనియర్ నాయకులకు విత్తన గణపతినీ అందించడం జరిగింది.

## ఘనంగా రాందేవ్ బాబా జన్మదిన వేడుకలు

### కొత్తూరు నుండి శివరాంపల్లి వరకు పాదయాత్ర



కొత్తూరు, ప్రభాత సూర్య (ఆగస్టు 25)

కొత్తూరు మున్సిపాలిటీలోని రాందేవ్ సేవా సమితి అధ్యక్షులు అరవింద్ మీర్జా ఆధ్వర్యంలో రాందేవ్ బాబా జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించి. కొత్తూరు మున్సిపాలిటీ నుండి 300 మందితో పాదయాత్ర కొనసాగించిరు. ఈ యాత్ర 18 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్రలో పా ల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాలు. ఏర్పాటు చేసినట్లు అరవింద్ మిర్జా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, డేదిచ్, సజ్జలల హీరోలాల్, బాన్వార్లల్, మనోజ్ పవన్. కలరం, పూఖరాజ్, దినేష్. జానీ, హనుమాన్. మూలారం. రమాకాంత్. సర్వనాశనం పాల్గొన్నారు.

## ఆర్ ఓ ప్లాంట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 25)

నియోజకవర్గంలోని దండు మైలారం, యాచారం మం డలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆధునిక ఆర్ ఓ ఫిల్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, ప్రజల వినియోగానికి అందు బాటులోకి తీసుకువచ్చిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. సోమవారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి ఈ ఆర్ ఓ వాటర్ ప్లాంట్ లను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
SPORTS స్పోర్ట్స్
మంగళవారం
26-08-2025
8



## జకోవిచ్, సబలెంకా శుభారంభం

ప్రతిష్టాత్మక గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో స్టార్ ప్లేయర్స్ నొవాక్ జకోవిచ్, అరెనా సబలెంకా, ఎమ్మా రాడుకా శుభారంభం చేశారు. 13వ సీడ్ డేనియల్ మెద్వెదేవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఈ రష్యా ఆటగాడు ఇంటిదారి పట్టాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 7-6(7/3), 6-2 తేడాతో విజయం సాధించారు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అరెనా సబలెంకా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన తొలి రౌండ్‌లో సబలెంకా 7-5, 6-1 తేడాతో స్విస్ టెన్నిస్ స్టార్ రెబెకా మసారోవాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా పూర్తి ఆధిపత్యం చెలాయించింది.

## హెడ్ కోచ్‌గా 'దాదా'కు అవకాశం



భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ దక్షిణాఫ్రికాకు చెందిన ఎస్ఏ 20 జట్టు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా నియమితులయ్యారు. 2026 సీజన్‌కు ముందు ఆయనను హెడ్ కోచ్‌గా నియమించింది యాజమాన్యం. ఇన్నాళ్లు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ జొనాథన్ ట్రాట్ ఉన్నారు. అయితే ఆయన శనివారం హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో బీసీసీఐ మాజీ చీఫ్ గంగూలీని ఆ జట్టు హెడ్ కోచ్‌గా నియమిస్తూ సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ నిర్ణయం తీసుకుంది. "ప్రిటోరియా క్యాపిటల్స్ శిబిరానికి రాజకీర్తిని తీసుకురావడానికి ప్రిన్స్ సిద్ధంగా ఉన్నారు. సౌరవ్ గంగూలీని మా కొత్త ప్రధాన కోచ్‌గా ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము" అని సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టింది. ఓ క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించడం గంగూలీకి ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 2018 నుంచి 2019 మధ్య గంగూలీ ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. బీసీసీఐ అధ్యక్షుడైన తరువాత, ఆ డైరెక్టర్ పదవి నుంచి వైదొలిగారు. వాస్తవానికి ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని అయిన జేఎస్‌డబ్ల్యు స్పోర్ట్స్ యాజమాన్యంలోనే ప్రిటోరియా క్యాపిటల్స్ కూడా ఉంది. గతేడాది గంగూలీ జేఎస్‌డబ్ల్యు క్రికెట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఎస్ఏ20- 2025 సీజన్‌కు ముందు ట్రాట్‌ను ప్రిటోరియా క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా నియమించారు. అయితే ఆ సీజన్‌లో ఆడిన 10 గ్రూప్ మ్యాచుల్లో 8 మ్యాచులు ఓడిపోయి, నాకౌట్‌ను చేరుకోలేకపోయింది. ఆరు జట్ల టీ20 లీగ్ పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఆయన హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. 'జొనాథన్ ట్రాట్ మీ నాయకత్వం, జట్టు పట్ల అచంచలమైన మీ అంకితభావానికి ఎప్పటికీ కృతజ్ఞులం. మీ తదుపరి సాహసానికి బెస్ట్ విషెస్ చెబుతున్నాం' అని ప్రిటోరియా క్యాపిటల్స్ తన సోషల్ మీడియాలో రాసింది. దీంతో ఆయన స్థానంలో బంగాల్ టైగర్ సౌరవ్ గంగూలీని తీసుకున్నారు. మరి ఆ జట్టును సౌరవ్ విజయపథంలోకి తీసుకురాగలరా అనేది చూడాలి.

## టీమిండియా టార్గెట్ ఆసియా కప్

### కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్



భారత క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్‌గా గౌతం గంభీర్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వైట్ బాల్ మ్యాచ్‌లలో అతని రికార్డు బాగుంది. టెస్ట్ సిరీస్‌లో అయితే మిశ్రమ ఫలితాలు వస్తున్నాయన్న కారణంగా కొన్ని రోజుల కిందట ట్రోలింగ్ బాధితుడిగా మారాడు. టీమిండియా ముందున్న కొత్త టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ ఆసియా దేశాలు పాల్గొనే టోర్నీలో విజేతగా నిలిచి సత్తా చాటాలని భారత జట్టు భావిస్తోంది. ఈ సారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుండటం మనకు కలిసి రానుంది. హెడ్ కోచ్ గంభీర్‌కు కేవలం 15 నెలల్లో టీమ్ ఇండియాకు రెండో ట్రోఫీని గెలిపించే అవకాశం వచ్చింది. ఇంతకు ముందు, గంభీర్ హెడ్ కోచ్‌గా భారత్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. అంతకు ముందు ద్రావిడ్ కోచ్‌గా 2024 టీ20 ప్రపంచ కప్ భారత్ నెగ్గింది. టీ20లలో కోచ్ గంభీర్ కోచింగ్ రికార్డు ఎలా ఉందో చూడండి. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జట్టు మొత్తం 13 టీ20 మ్యాచ్‌లు ఆడగా.. వాటిలో 11 సార్లు విజయం సాధించింది. కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్ అనిపించుకున్నాడు. తమ్ గంభీర్ 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. మొదటిసారిగా శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో భారత కోచ్ పదవిని చేపట్టాడు, అంతకుముందు జింబాబ్వే పర్యటనలో లక్ష్మణ్ తాత్కాలిక కోచ్‌గా ఉన్నాడు. గంభీర్ కోచ్‌గా 13 మ్యాచ్‌లలో టీమిండియా కేవలం దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌తో మాత్రమే ఓటమిపాలైంది. గంభీర్ కోచ్ అయ్యాక సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, వరుణ్ చక్రవర్తి టీ20లలో అద్భుతమైన ప్రదర్శన చేశారు. తాజాగా గంభీర్ కోచ్‌గా భారత్ తొలిసారిగా ఆసియా కప్‌లో బరిలోకి దిగడానికి సన్నద్ధమవుతోంది. వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్ టోర్నమెంట్‌లలో భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ 13 మ్యాచ్‌లలో 44.07 సగటుతో 573 పరుగులు చేయగా.. ఇందులో ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్‌లో గంభీర్ ఎప్పుడూ ఆడలేదు. గంభీర్ చివరగా 2012లో ఆసియా కప్‌లో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. ఏడాది తరువాత శుభ్‌మన్ గిల్ జట్టులోకి వచ్చాడు. కానీ రెగ్యూలర్ గా టీ20లు ఆడుతూ అద్భుత ప్రదర్శన చేసిన శ్రేయస్ అయ్యర్‌ను సెలక్ట్ చేయకపోవడంపై ఇప్పటికీ విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేయకపోవడం, ఆసియాప్ కప్ లోనూ మొండిచేయి చూపించడంతో పలువురు మాజీ క్రికెటర్లు అయ్యర్‌కు మద్దతు తెలిపారు.

## టీమిండియాకు కొత్త స్పాన్సర్ టయోటా మోటార్స్!?

### టీమిండియా స్పాన్సర్‌షిప్‌పై ఆసక్తి చూపిస్తున్న టయోటా

TATA MOTORS

ఆసియా కప్ 2025 ప్రారంభానికి కొన్ని వారాల ముందు, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు ఒక పెద్ద సమస్య ఎదురైంది. ఆన్‌లైన్ గేమింగ్ చట్టం కారణంగా, టీమిండియా ప్రస్తుత మెయిన్ స్పాన్సర్ అయిన డ్రీమ్11 ఒప్పందం నుంచి తప్పుకుంది. బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. డ్రీమ్11తో ఉన్న ఒప్పందాన్ని మధ్యలోనే రద్దు చేసుకున్నామని, ఇకపై ఇలాంటి కంపెనీలతో స్పాన్సర్‌షిప్ చేయబోమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు ఆసియా కప్‌కు ముందు కొత్త స్పాన్సర్‌ను ఎంపిక చేసుకోవాల్సిన సవాల్‌ను బీసీసీఐ ఎదుర్కొంటోంది. ఈ విషయంలో రూ.65 వేల కోట్లకు పైగా సంపాదించే ఒక పెద్ద కంపెనీ పేరు తెరపైకి వచ్చింది.భారత జట్టు ఆసియా కప్‌లో ఎలాంటి స్పాన్సర్ పేరు లేకుండా ఆడాల్సి రావచ్చు.

## కెజిఎఫ్ నటుడు దినేశ్ మృతి



సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యష్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూరు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దినేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తుండగానే మరణించారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784
CINEMA సినిమా

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్యకు చోటు



భారతీయ సినిమా రంగంలో 50ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్ర కథానాయకుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. లండన్‌కి చెందిన వరల్డ్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయనకి చోటు దక్కింది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడు ఆయనే. ఈ ఘనతని పురస్కరించుకుని ఈ నెల 30న హైదరాబాద్‌లో బాలకృష్ణను సత్కరించనుంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో సంతోశ్ శుక్లా స్పందిస్తూ నటుడిగా బాలకృష్ణ ఘనమైన వారసత్వాన్ని, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు. బాలకృష్ణ గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. అరుదైన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని బాలకృష్ణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలకుగానూ భారత ప్రభుత్వం కొన్ని నెలల కిందే పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదా నం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' చిత్రంలో నటిస్తున్నారు.ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, సినీనటుడు పవన్‌కల్యాణ్ సైతం సోషల్‌మీడియా ద్వారా బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సినిమాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన తన పోస్టులో బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నటవారసుడిగా నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్నారు బాలకృష్ణ.

## అభివృద్ధిలో కళాకారుల పాత్ర కీలకం



- కళాకారులతోనే సంస్కృతి, సంప్రదాయాలకు మనుగడ
- డిప్యూటీ స్పీకర్ జాటోత్ రాంచందర్ నాయక్ వెల్లడి
- తెలంగాణ మూవీ, టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ 12వ వార్షికోత్సవానికి హాజరు






హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య : తెలంగాణ మూవీ టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో 12వ పుష్కర మహోత్సవం రవీంద్రభారతి వేదికగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ముఖ్య అతిథిగా వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. తెలుగు సినిమా హీరో శివాజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 'కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించగలరు' అని నటీనటులకు స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ 'దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కళాకారుల పాత్ర అత్యంత కీలకం. మన సంస్కృతి, నాగరికత, భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దడంలో కళాకారులు ప్రధాన భూమిక పోషించాలి' అని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాజశేఖర్, గౌరవ అధ్యక్షులు పృద్వీరాజ్, ఆల్ కమిటీ ఛైర్మన్ నందూరి రామ్, జనరల్ సెక్రటరీ బొయిడీ నూకరాజు, ట్రెజరర్ ఎస్సార్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్స్ పద్మా రేఖ, శ్రీనివాస్ రాథోడ్, ఆర్గనైజ్ సెక్రటరీ కెపి రెడ్డి, జాయింట్ సెక్రటరీస్ రామ్మోహన్, రజిని శ్రీకళ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశ, కమిటీ ఈసీ సభ్యులు, పీవీ ఫెడరేషన్ సభ్యులు, వీఆర్వో గోంగూర శ్రీనివాసరావు అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యజమాన్యాలకు, ప్రోత్సహించిన వారికి కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.












## చవితికి సువ్విసువ్వి..

### ఓజి నుంచి పాట విడుదల

కథానాయకుడు పవన్ కల్యాణ్ 'ఓజీ'తో థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన.. ప్రియాంక అరుల్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని సుజీత్ తెరకెక్కిం చారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 27న వినాయక చవితి సందర్భంగా దీంట్లోని 'సువ్వి సువ్వి' అనే గీతాన్ని విడుదల చేయనున్నారు. అందులో పవన్, ప్రియాంక జంటగా నీటిలో దీపాల్ని వదులుతూ కనిపించారు. ఇది ముంబ యి నేపథ్యంగా సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా కథతో రూపొందింది.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.